ninadam.in


తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, మార్చి 18, 2026 | సంపుటి - 22 | సంచిక 170 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.: Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam





## అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం

- కాబూల్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి
- దాడిలో 400 మంది మృత్యువాత
- మంటల్లో చిక్కుకున్న ఆస్పత్రి భవనం
- దాడి ఘటనను తోసిపుచ్చి పాక్ ప్రభుత్వం

కాబూల్, (నినాదం): అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి చేసిందని.. ఈ దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని తాలిబన్లు ప్రకటించారు. ఈ దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలాఉంటే.. అఫ్గాన్ ప్రభుత్వ ఆరోపణల్ని పాకిస్థాన్ కొట్టిపడేసింది. కాబూల్‌లోని ఏ ఆస్పత్రిని కూడా తాము టార్గెట్ చేసుకోలేదని పేర్కొంది.

## ఆస్పత్రిపై దాడి పిరికిపంద చర్య

వివరాలు 6

- అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి
- పాక్ తీరును తీవ్రంగా తప్పుపట్టిన భారత్

అఫ్గానిస్థాన్‌లోని కాబుల్ ఆసుపత్రిపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద, అమానుష చర్య అంటూ మండిపడింది. రంజాన్ వేళ ఇలాంటి దాడులకు పాల్పడటం దారుణమని విచారం వ్యక్తంచేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రకటనను విడుదల చేసింది.


## మీ సాయం మాకక్కర లేదు..

- అమెరికా చాలా శక్తివంతమైన దేశం
- హార్మోజ్ జలసంధి వ్యవహారం చూసుకుంటాం
- మిత్ర దేశాలకు ట్రంప్ ఘాటు హెచ్చరిక

6 వివరాలు



వాషింగ్టన్, నినాదం: హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం వి డియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.





## చేవెళ్ల డీసీపీ యోగేశ్ నేతృత్వంలో సిట్

- రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో కీలక నిర్ణయం
- విచారణకు సిట్ ఏర్పాట్లు చేస్తూ ప్రభుత్వం ఆదేశం

2

## మళ్లీ గజ్జెల మోత అధికారులే దాటించింద్రు గీత

- కాగజ్ నగర్ లో భారీ వింత
- మీడియా ఎఫెక్టుతో దందామూసిన మిల్లర్
- తిరిగి షురూ చేయించిన ఆ ఇద్దరు సార్లు
- పట్టపగలే తిరుగుతున్న పీడీఎస్ ఆటోలు
- పట్టించుకోని యూనిఫామ్ టీమ్..!

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో,మార్చి 17(నినాదం):

ఆగిన అక్రమ దందాను సంబంధిత అధికారులే తిరిగి షురూ చేయిస్తారా, సీఎం స్థాయిలో ఇచ్చిన ఆదేశాలను సైతం సొంత శాఖ బాధ్యులే తుంగలో తొక్కగలరా అంటే కాగజ్ నగర్ ప్రాంతం అవుననే సమాధానమిస్తోంది.స్థానికంగా సాగుతున్న పీడీఎస్ అక్రమ రవాణా, మీడియా కథనాల ప్రభావంతో ఆగిపోతే అధికారులే తిరిగి షురూ చేయించికొత్త వింతకు తెరలేపారట..!

### జరుగుతున్నది ఇదేనట..

జిల్లాలోని కాగజ్ నగర్ లో ఓ ఆరుమిల్లులు రేషన్ స్మగ్లింగ్కు పాల్పడుతున్నాయని నినాదం దినపత్రిక ఇటీవల ఓ కథనం ప్రచురించింది. దీనిపై స్పందించిన పోలీసు జిల్లా బాసు సదరు మిల్లులపై ప్రత్యేక నిఘా పెంచినట్లు తెలిసింది. ఇది గమనించిన సదరు మిల్లుల నిర్వాహకులు తమ దుకాణాలను తాత్కాలికంగా మూసివేసినట్లు సైతం సమాచారం. కాగా రెండు రోజుల క్రితం వారిలో ఒక మిల్లర్ దందాను తిరిగి షురూ చేసినట్లు తెలిసింది. నిరాటంకంగా సాగుతున్న అతని దందా స్థానికంగా గజ్జల మోతను తలపిస్తోంది. అతనికి అండగా నిలిచింది సొంత శాఖకు చెందిన ఓ ఇద్దరు సార్లేనని తెలిసింది. తమ అండ ఉండగా ఎవరితో ఏమవుతుందని వారే సదరు మిల్లు ఓనరుకు ధైర్యమిచ్చినట్లు తేలింది. అడ్డుకోవాల్సిన అధికారులే ఆగిన దర్మార్గానికి పై విధంగా మళ్లీ ఆజ్యం పోయటం స్థానికంగా వింతగా మారింది.




## అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం



సిఎం రేవంత్‌ను తీసుకు వస్తా | కెసిఆర్‌ను మీరు తీసుకు రావాలి

### మండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్

అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం..అందుకు మీరు సిద్ధమేనా అంటూ శాసన మండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ చేశారు. మొయినాబాద్ ఫామ్ హౌజ్ డ్రగ్స్ కేసు సిగ్గు చేటని, బిఆరఎస్ నేతలు సిగ్గు పడాలని కీలక వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్,మార్చి17(నినాదం): రాష్ట్రంలో డ్రగ్స్ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. గత పదేళ్లలో గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలు విస్తృతంగా వ్యాపించాయని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులందరూ డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తాను డ్రగ్ టెస్టుకు సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తానని, బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిద్ధమా? అని మహేష్ గౌడ్ సవాల్ విసిరారు. మీ నాయకుడిని డ్రగ్స్ టెస్టుకు తీసుకురండి. నేను మా సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తాను' అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

తరువాయి 2లో..

- గత ప్రభుత్వ పాపాలను మరచి మాట్లాడొద్దు
- ఏమేం చేశామో లెక్కలతో సహా వివరిస్తామన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఫిరాయింపులపై కెటిఆర్ ప్రస్తావన
- తీర్పు చదవకుండా వ్యాఖ్యలు సరికాదన్న స్పీకర్
- స్పీకర్‌ను తప్పుపడతారా అంటూ పొంగులేటి ఫైర్
- రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతాం
- అభివృద్ధి ఎజెండాగా మా ప్రయాణం
- జాతీయ పార్టీగా ఢిల్లీకి వెళుతూనే ఉంటాం
- కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు
- మేం చేస్తున్న పనులకు ధన్యవాదాలు చెప్పాలి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



## సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ పోయింది

### సిఎం సంతకానికే దిక్కలేకపోతే ఎలా..?



హైదరాబాద్, నినాదం: తెలంగాణ శాసన సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం నడిచింది. చర్చలో కెటిఆర్ మాట్లాడుతుండగా పలు సందర్భాల్లో మంత్రులు ఆయన ప్రసంగానికి అడ్డుపడ్డారు.

- ఎక్కడ పోయిందో సిట్ ద్వారా వెతికి పట్టండి
- ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది నిజం కాదా
- గత గవర్నర్ ప్రసంగాలకు..నేటికి ఏం తేడా
- గవర్నర్ ప్రసంగంలోనే తప్పులు దొర్లితే ఎలా
- ఐటి సెక్రటరీ ఎవరో వారిని తొలగించండి
- ఢిల్లీకి వెళ్లి నిధులు తేకుండా..నిధులు ఇచ్చి వస్తున్నారు
- 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుంది
- కాంగ్రెస్ గ్యారంటీలకు..ప్రభుత్వానికి జీరో వాల్యూ
- ధన్యవాద తీర్మానంపై ఎందుకు ధన్యవాదాలు తెలపాలి
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ విసుర్లు

6 వివరాలు

## ప్రేమించి పెళ్లి చేసుకుని.. ప్రాణం తీసిన భర్త

- నాలుగు నెలల గర్భిణిని హతమార్చి పరార్

2

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతిచెందారు. ఈ ఘటన పాలకుర్తి మండలం బసంత్‌నగర్ సమీపంలో పెద్దపల్లి రామగుండం రాజీవ్ రహదారిపై చోటుచేసుకుంది.

## దత్తత తీసుకున్నా.. 3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

- పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే
- పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం
- ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు

2



న్యూఢిల్లీ,మార్చి17(నినాదం): ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మూడు నెలల కంటే ఎక్కువ వయసు ఉన్న బిడ్డను ఒక మహిళ దత్తత తీసుకుంటే.. ఆమెకు ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని తీర్పులో పేర్కొంది. ఆ బిడ్డ వయసుతో సంబంధం లేకుండా ఆ తల్లికి 12 వారాల సెలవు పొందడానికి అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని వ్యాఖ్యానించింది. దత్తత తీసుకున్న బిడ్డకు కన్న బిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదు. ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని పేర్కొంది.

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- ఇఫ్తార్ వేడుకలు సామరస్యానికి నిదర్శనం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

2



## ఎంపీ పుట్టా మహేశ్‌పై చర్యలేవీ

- డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపి
- పార్లమెంట్ చరిత్రలోనే ఇదే తొలిసారి
- ఇదే చంద్రబాబు తరహా రాజకీయాలు
- మండిపడ్డ వైసిపి అధినేత జగన్

వివరాలు 2

పార్లమెంట్ చరిత్రలో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపీ పుట్టా మహేషే అని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ విమర్శించారు. ఈ వ్యవహారం పుట్టా మహేష్‌తో మొదలై, పుట్టా మహేష్‌తో ఆగిపోలేదన్నారు. ఇలాంటి వాటిపట్ల సీఎం చంద్రబాబు వ్యవరించిన తీరు అత్యంత దారుణం అని మండిపడ్డారు.

## చేవెళ్ల డీసీపీ యోగేశ్ నేతృత్వంలో సిట్

**హైదరాబాద్,మార్చి17(నినాదం):**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆరఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ వ్యవహారంపై సిట్ విచారణ చేయనుంది. దుబాయ్ లింకులు, డ్రగ్స్ దందా, నమిత్ శర్మ రియల్ వ్యాపారాలు తదితర అంశాలపై సిట్ విచారణ జరపనుంది. ఈ డ్రగ్స్ కేసులో వీటిని ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు? ఈ పార్టీలో పాల్గొనేందుకు వచ్చిన వ్యాపారులు ఎవరు? వారికి మీకు ఉన్నా లింకులు, దుబాయ్ లింకులు తదితర అంశాలపై పలు కోణాల్లో విషయాలను రాబట్టేందుకు ఈ సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి సిట్ నివేదికను అందించనుంది. మొయినాబాద్‌లోని పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్‌పై ఆదివారం పోలీసులు అకస్మికంగా దాడి చేశారు. ఈ సమయంలో న్యూఢిల్లీకి చెందిన నమిత్ శర్మ.. కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. వారిని చుట్టిముట్టారు. ఈ సందర్భంగా 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించారు. వారిలో పలువురికి పాజిటివ్ వచ్చింది. వారిలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ సైతం ఉన్నారు. ఆయనకు కూడా డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చింది. అలాగే పైలట్ రోహిత్ రెడ్డికి పాజిటివ్ వచ్చింది. ఈ నేపథ్యంలో వీరిద్దరికి వారి వారి పార్టీల నుంచి నోటీసులు అందాయి. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలంటూ వారికి ఆయా పార్టీలు స్పష్టం చేశాయి. అప్పటి వరకు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొన్నాయి.

## దత్తత తీసుకున్నా.. 3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం.. 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఈ క్రమంలో పితత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకు రావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతృత్వ సెలవులపై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితృత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది. తండ్రికి కూడా సమాన బాధ్యత ఉంటుందని తెలిపింది. మాతృత్వ సెలవుల తరహాలోనే.. వేతనంతో కూడిన పితృత్వ సెలవులు కల్పించాలని సూచించింది. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష తగ్గాలంటే ఇలాంటి చట్టాలు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. పితృత్వ సెలవులు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేసేలా నిబంధనలు రూపొందించాలని కేంద్రానికి సూచించింది. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్రను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇక మూడు నెలలలోపు వయసున్న పిల్లల్ని దత్తత తీసుకున్న మహిళలకు మాత్రమే 12 వారాల మాతృత్వ సెలవులను కేటాయించడం సరికాదని కూడా సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు సోషల్ సెక్యూరిటీ కోడ్`2020లోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. దత్తత తీసుకున్న పిల్లల వయసుతో సంబంధం లేకుండా తల్లులకు 12 వారాల మాతృత్వ సెలవులు మంజూరు చేయాలని స్పష్టం చేసింది.

## ప్రేమించి పెళ్లి చేసుకుని ప్రాణం తీసిన భర్త

**జగిత్యాల, నినాదం:**

జగిత్యాల జిల్లాలో దారుణం జరిగింది. నాలుగు నెలల గర్భవతిగా ఉన్న భార్యపై భర్త కత్తితో దాడి చేసి చంపాడు. కోరుట్ల మండలం మాదాపూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు ప్రాథమికంగా తెలిపిన వివరాల ప్రకారం.. 8 నెలల క్రితం కోరుట్లకు చెందిన చిత్తరి హరిబాబు, మాదాపూర్‌కు చెందిన వైష్ణవి (19) ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి అతను మాదాపూర్‌లోనే నివాసముంటున్నారు. హరిబాబు ప్రభుత్వ ఆస్పత్రిలో ఒప్పంద పద్ధతిలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. వైష్ణవి రీల్స్ చేస్తూ యూట్యూబ్ ఛానల్ నడిపిస్తోంది. గత కొద్దిరోజులుగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం వేకువజామున 4 గంటలకు వైష్ణవిపై హరిబాబు కత్తితో దాడి చేశాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయం కుటుంబసభ్యులు చూసే సరికి రక్తపుమడుగులో వైష్ణవి పడి ఉంది. పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి

పెద్దపల్లి, నినాదం:

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతిచెందారు. ఈ ఘటన పాలకుర్తి మండలం బసంత్‌నగర్ సమీపంలో పెద్దపల్లి రామగుండం రాజీవ్ రహదారిపై చోటుచేసుకుంది. స్థానికులు, బసంత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఎడ్ల శ్రీనివాస్ (47), రజిత (40) దంపతుల కుమార్తె హైదరాబాద్‌లో చదువుకుంటోంది. ఆమెను చూసేందుకు వారు కారులో వెళ్లారు. కలిసిన అనంతరం తిరిగి స్వస్థలానికి వెళుతున్న క్రమంలో బసంత్‌నగర్ గ్రామ శివారు వద్ద కారు అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వారిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**ఇఫ్తార్ వేడుకలు సామరస్యానికి నిదర్శనం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

హైదరాబాద్ : జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, సేవాభావం, మానవత్వానికి ప్రతీకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ , తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన దావత్`ఏ`ఇఫ్తార్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజంలో అట్టడుగు వర్గాల గొంతుకగా నిలిచే జర్నలిస్టులు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అక్రిడిటేషన్ కమిటీలో జర్నలిస్టుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అలాగే ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో కూడా సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో కానీ అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటులో కానీ జర్నలిస్టుల అందరి సలహాలు సూచనలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హావి ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, సుల్తాన్ ఉల్ ఉలూమ్ విద్యాసంస్థల సెక్రటరీ జఫర్ జావేద్, పిస్తా హౌస్ సీఈఓ ఎం.ఏ. మజీద్, టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కె. విరాహతఅలీ, ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ, టీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎం.ఏ. మజీద్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం







**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్రంలో గత రెండేళ్లుగా డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటీవల డ్రగ్స్ కేసులో బీఆరఎస్‌కు చెందిన ఒక నాయకుడు పట్టుబడిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఆ పార్టీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకుందో ప్రశ్నించారు. ప్రజలకు, ముఖ్యంగా యువతకు సరైన సందేశం ఇవ్వాల్సిన బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. డ్రగ్స్ సమస్యపై శ్వేతపత్రం విడుదల చేయాలని కూడా కోరారు. డ్రగ్స్ కేసుల్లో ఎంత పెద్దవారైనా వదిలే ప్రసక్తే లేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులకు బీ`ఫారమ్ ఇచ్చే ముందు డ్రగ్స్ టెస్టులు చేయాలని సూచించారు. కొందరు నాయకులు డ్రగ్స్ వ్యాపారంలో నేరుగా పాల్గొంటున్నారనే ఆరోపణలు కూడా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు. గాంధీ విగ్రహం అంశంపై ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. మూసీ నది పరిస్థితిపై కూడా స్పందిస్తూ.. అభివృద్ధి లేకపోతే పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రానికి, దేశానికి సేవ చేసిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం తాత్కాలికమేనని, ప్రజలు వాస్తవాలను గుర్తిస్తారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వంద సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## స్పీకర్‌ను తప్పుపడతారా : పొంగులేటి ఫైర్

పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీలో మాజీ మంత్రి కేటీఆర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య మాటల యుద్ధం సాగింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్ పై స్పీకర్ తీర్పును కేటీఆర్ ప్రస్తావించారు. బీఆరఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే దానం కాంగ్రెస్ బీ ఫామ్ పై ఎంపీగా పోటీ చేశారని అన్నారు. దానం పార్టీ మారినట్లు ఆధారలు లేవని స్పీకర్ తీర్పు చెప్పడాన్ని తప్పుబట్టారు. అయితే కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన స్పీకర్.. కేటీఆర్ జడ్జిమెంట్ మొత్తం చదవకుండా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. తనపై విమర్శలు చేసిన ప్రతీ సారి మీడియా ముందుకు వచ్చి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఉన్నత పదవిలో ఉన్న తనను అవమానించడం కరెక్ట్ కాదన్నారు. పార్టీ ఫిరాయింపులపై జడ్జిమెంట్ కాపీ పూర్తిగా చదివి మాట్లాడాలని కేటీఆర్ కు సూచించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. జడ్జి స్థానంలో ఉన్న స్పీకర్‌నే ప్రశ్నించడం కరెక్ట్ కాదన్నారు. బీఆరఎస్ నిజాయితీగా ఉంటే ఎందుకు ఎన్నికల్లో ఓడిపోతుందని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆరఎస్ అని ఫైర్ అయ్యారు. అధికారంలో ఉన్నపుడు ఒకలా..ప్రతిపక్షంలో ఉన్నపుడు మరో విధంగా మాట్లాడటం కేటీఆర్ కే చెల్లుతుందన్నారు. కేటీఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా కౌంటర్ ఇచ్చారు. మీడియాతో మాట్లాడిన ఆయన.. పార్టీ ఫిరాయింపుల గురించి మీ నాన్నను అడగాలంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణలో కేసీఆర్ ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేసిన విధానాన్ని అడిగి తెలుసుకోవాలని సూచించారు.

## గత ప్రభుత్వ పాపాలను మరచి మాట్లాడొద్దు

గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ మాట్లాడుతున్నంత సేపు మంత్రులు పలు అంశాల్లో తిప్పి కొట్టారు. గత హయాంలో చేసిన తప్పులు మరచి, ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. చేస్తున్న అభివృద్ధిని అభినందించి, తగిన సూచనలు చేస్తే మంచిదని అన్నారు. కేటీఆర్ దారి తప్పి మాట్లాడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. 'పదేళ్లు అధికారంలో ఉండి మహిళా సాధికారతను గాలికి వదిలేశారు. బీఆరఎస్ ఆరోపించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ది చేకూరుతుందనేది లెక్కలతో చెబుతామని తెలిపారు. శాసన సభలో ఆయన మాట్లాడారు. అర్హులైన 53 లక్షల మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని వివరించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ప్రభుత్వాన్ని కేటీఆర్ విమర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. బీఆరఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. రూ.22,500 కోట్లతో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'మీలా మేము ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వకుండా వదల్లేదు. మూడు ఎకరాలు ఇస్తామని ఇవ్వకుండా వదిలేయలేదు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేయలేదు. మీరు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కడుతూనే ఈ పనులన్నీ చేస్తున్నాం' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతాం

కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ.. ఈ విషయాన్ని కేటీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. టెక్నికల్‌గా మాట్లాడితే బీఆరఎస్ ఒక్క రూపాయి కూడా రుణం ఇవ్వలేదన్నారు. మహిళలంటే ఎందుకు చులకన అని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మహిళా సాధికారతపై కేటీఆర్ హేళనగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మీరు పావలా వడ్డీ ఇవ్వలేదు.. మేము ఇస్తున్నాం. గోబెల్స్ ప్రచారంలో బీఆరఎస్‌ను మించిన వారు ఈ ప్రపంచంలోనే ఎవరూ లేరు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్కడ ఉండేవారు. ఈరోజు కాంగ్రెస్‌పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారు' అంటూ కేటీఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగంలో ఎంవోయూ, పెట్టుబడులపై ఆయన వివరణ ఇచ్చారు. సిఎం పదేపదే ఢిల్లీకి వెళుతున్నారని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తిప్పికొట్టారు. కేంద్రంతో కొట్లాడి అయినా నిధులు తెచ్చి, రాష్ట్రాన్ని బాగు చేస్తామని అన్నారు. ప్రధాన మంత్రిని కలవడంలో తప్పేముందని అన్నారు. గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్ష సభ్యులు సలహాలు ఇస్తారని ఆశించామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని.. దిల్లీకి ఎన్నిసార్లయినా వెళ్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలుస్తున్నామన్నారు. ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ బీఆరఎస్ నేతలు ఎన్నోసార్లు దిల్లీకి చక్కర్లు కొట్టారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి కేటీఆర్ సలహాలు, సూచనలు ఇస్తారని అనుకున్నామని.. ఎవరో రాసిన స్క్రిప్ట్‌ను చదువుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారంటూ విమర్శించారు. ప్రధానమంత్రి దగ్గరకు కేటీఆర్ ఎన్నిసార్లు వెళ్లారో లెక్క తీయాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీకి వెళతామని.. ప్రధానిని మంత్రులను కలుస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి బీఆరఎస్‌లా తాము ఢిల్లీకి వెళ్లడం లేదని అన్నారు. కేటీఆర్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో ఫ్లాప్ అయింది బీఆరఎస్ అంటూ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

## మేం చేస్తున్న పనులకు ధన్యవాదాలు చెప్పాలి

కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలని అన్నారు. 'రేషన్ కార్డు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పాలి. యంగ్ ఇండియా స్కూల్ కట్టినందుకు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ఇచ్చినందుకు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పాలని అన్నారు. కేటీఆర్ ఓపికగా ఉండాలని మంత్రి హితవుపలికారు. ఈ ప్రభుత్వం పేదల కోసమే ఉందని స్పష్టం చేశారు. గత బీఆరఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేసిందని.. వాటికి తాము వడ్డీ కడుతున్నామని.. అందుకు ధన్యవాదాలు చెప్పాలంటూ కేటీఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి ధీటైన జవాబిచ్చారు.

# ఎంపీ పుట్టా మహేశ్‌పై చర్యలేవీ



**అమరావతి,మార్చి17(నినాదం):**

పార్లమెంట్ చరిత్రలో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపీ పుట్టా మహేషే అని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ విమర్శించారు. ఈ వ్యవహారం పుట్టా మహేష్‌తో మొదలై, పుట్టా మహేష్‌తో ఆగిపోలేదన్నారు. ఇలాంటి వాటిపట్ల సీఎం చంద్రబాబు వ్యవరించిన తీరు అత్యంత దారుణం అని మండిపడ్డారు. తప్పు చేసిన వారిపట్ల చంద్రబాబు చర్యలు తీసుకోలేదని, అందుకే రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్ దందాలు జరుగుతున్నాయని ఫైర్ అయ్యారు. ఈ ప్రభుత్వం అత్యాచారాలు, మోసాలపై కమిటీలు వేసి కాలయాపన చేస్తోందన్నారు. కోనేటి ఆదిమూలం మహిళపై లైంగిక దాడిచేస్తే చర్యలు లేవని వైఎస్ జగన్ మండిపడ్డారు. 'డ్రగ్స్ తీసుకుంటూ టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పట్టుబడ్డాడు. ఇలాంటి వాటిపట్ల సీఎం చంద్రబాబు వ్యవరించిన తీరు అత్యంత దారుణం. ఒక పాలకుడిగా ఆయన వ్యవహరించలేదు. తప్పు చేసిన వారిపట్ల తయన చర్యలు తీసుకోలేదు. అందుకనే విచ్చలవిడిగా జరుగుతున్నాయి. చంద్రబాబు మైండ్ సెట్ ఎలాంటిదో ఇవన్నీ సూచిస్తున్నాయి. వీళ్లకు ప్రజలకు మంచి చేయాలన్న మైండ్ సెట్ లేదు' అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్

**మధ్యలో నా పాదయాత్రతో ప్రజల్లో చైతన్యం తెస్తా**

**మరింత పట్టుదలగా మనం ప్రజల్లోకి వెళ్లగలగాలి**

**ఒంగోలు పార్టీ కేడర్‌తో సమావేశంలో వైఎస్ జగన్**

గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ జగన్‌ది మాత్రమే కాదు.. వైఎస్సార్‌సీపీ అంతా కలిసి కట్టుగా నిర్మించుకున్నాం. వైఎస్సార్‌సీపీ విలువలు,విశ్వసనీయత మీద పుట్టింది. అదే పునాదుల మీద కొనసాగుతోంది. గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్,మనం మంచి చేశాం. కాబట్టే ప్రజలతో కలిసి ముందుకెళ్తున్నాం. మన పాలనకు, బాబు పాలనకు మధ్య తేడా ప్రజలు గుర్తించారు. ప్రతి ఇంట్లోనూ ఇదే చర్చ జరుగుతోందన్నారు. మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కేడర్‌తో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. వైఎస్ జగన్ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు ఇంఛార్జి చుండూరు రవి, పార్లమెంటు ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. అవినీతి కోసం మాత్రమే వాళ్లు అధికారంలో ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు. మనం అధికారంలోకి వచ్చినప్పుడు అద్భుతమైన రాష్ట్రాన్ని ఇచ్చినట్లు బాబు బిల్డప్. వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేసి అప్పగించారు. కేవలంలో ఖజానాలో రూ.100కోట్లు మాత్రమే ఉంచారు. తర్వాత కోవిడ్ లాంటి కష్టాలు ఎదుర్కొన్నాం. ఆర్థికంగా ఒత్తిళ్ల మధ్య మన పరిపాలన సాగింది. ప్రజలకు ఇచ్చిన మాటను ఎప్పుడూ వదిలిపెట్టలేదు. దేశ చరిత్రలో జరగని విధంగా హామీలు అమలు చేశాం. ముందుగానే క్యాలండర్ ఇచ్చి హామీలను అమలు చేశాం. బడ్జెట్‌లో క్యాలెండర్ పెట్టి పథకాలు అమలు చేశాం. పేదలను, మధ్యతరగతి ప్రజలను ఆదుకున్నాం. మన హయాంలో రూ.3.31లక్షల కోట్లు అప్పు చేస్తే రూ.2.7లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాలో వేశాం. రెండేళ్లకే చంద్రబాబు కమిటెడ్ అప్పులు.. గ్రాస్ అప్పులు రెండేళ్లకే రూ.3.30లక్షల కోట్లు దాటాయి. చంద్రబాబు హావిమీలు మోసాలుగా తేలిపాయా యని వైఎస్ జగన్ అన్నారు. 'మన పథకాలన్నీ చంద్రబాబు నాయుడు రద్దు చేశారు. ఈ డబ్బులన్నీ ఎవరి జేబులోకి వెళ్లిపోయాయి. జగన్ ఏం చేయగలిగాడు. బాబు ఎందుకు చేయలేక పోతున్నాడని చర్చిస్తున్నారు. అవినీతికి తావు లేకుండా మనం పథకాలు అమలు చేశాం. ఇప్పుడు దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇదే కొనసాగుతుందని దుయ్యబట్టారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదు. అమరావతి పనుల్లో తీవ్రమైన అవినీతి. భూములను శెనక్కాయలకు, బెల్లానికి ఇచ్చేస్తున్నారు. ఏపీలో ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. డ్రగ్స్ తీసుకుంటూ టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పట్టుబడ్డారు. పార్లమెంటు చరిత్రలో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపీ ఆయనే. ఇలాంటి వాటిపట్ల చంద్రబాబు వ్యవహరించిన తీరు దారుణం అన్నారు. చంద్రబాబు ఒక పాలకుడిగా వ్యవహరించడం లేదు. మోసం చేశారని బాధితురాలు సీఎంకు ఫిర్యాదు చేస్తే కమిటీలు వేస్తామంటున్నారు. ఆదిమూలం మహిళపై లైంగిక దాడి చేస్తే పంచాయతీ చేశారు. కేజీబీవీ మహిళా ప్రిన్సిపల్‌పై వేధింపులకు పాల్పడ్డ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై నో యాక్షన్. మహిళలకు అశ్లీల వీడియో కాల్స్ చేసిన గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మీద నో యాక్షన్ అన్నారు. చివరకు మంత్రి సంధ్యారాణి పీఏ మీద నో యాక్షన్. ప్రస్తుత టీటీడీ చైర్మన్ మీద కూడా నో యాక్షన్. వీడియో, ఫొటోలతో పట్టుబడ్డా నో యాక్షన్. ఆదినారాయణరెడ్డి కొడుకు డ్రగ్స్‌తో పట్టుబడితే నో యాక్షన్. తన కొడుకు స్విమ్మింగ్? పూల్స్? వద్ద తాగుతు, తూలుతూ అమ్మాయిలతో డ్యాన్స్ చేస్తే నో యాక్షన్ అన్నారు. తన బావమరిది మహిళలపై నీచంగా మాట్లాడితే నో యాక్షన్. చిన్నప్పుడు తాను ఇంతకంటే ఎక్కువే చేశానని బాబు అన్నారు. వీళ్లకు ప్రజలకు మంచి చేయాలన్న మైండ్ సెట్ లేదు. చంద్రబాబుకు ఇక మిగిలింది రెండేళ్లే. చివరి ఏడాది ఎలాగూ ఎన్నికలున్నాయి. మధ్యలో నా పాదయాత్ర కూడా ఉంటుంది. జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట. కార్యకర్తల ద్వారానే ప్రజలకు మరింత మంచి' అని అన్నారు. ఒంగోలు నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై కీలక సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నామని, వాటిలో భాగంగానే ఈ సమావేశం నిర్వహించామని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన ఒక్కరిది కాదని, వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ప్రేమించే ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా నిర్మించిన పార్టీ అని జగన్ పేర్కొన్నారు. పార్టీ విలువలు, విశ్వసనీయత మీదే పుట్టిందని.. అదే పునాదులపై ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. గత 16 సంవత్సరాల్లో ప్రజల తరపున అనేక పోరాటాలు చేశామని, గుండెధైర్యమే వైసీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్ జగన్ చెప్పారు. తమ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను తుచా తప్పకుండా అమలు చేశామని తెలిపారు. మేనిఫెస్టోను కచ్చితంగా పాటిస్తూ ముందుగానే క్యాలెండర్ ప్రకటించి పథకాలను అమలు చేసినట్టు గుర్తు చేశారు. ఆర్థిక ఒత్తిళ్లు, కోవిడ్ వంటి సంక్షోభాల మధ్య కూడా పేదలు, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచామన్నారు. వైసీపీ హయాంలో తీసుకున్న అప్పుల్లో పెద్ద భాగాన్ని నేరుగా ప్రజల ఖాతాల్లోకి పంపించామని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ.. సీఎంచంద్రబాబు హామీలను నిలబెట్టుకోలేకపోయారని వైఎస్ జగన్ ఆరోపించారు. రెండేళ్లలోనే భారీ అప్పులు చేసినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే విధంగా వాటిని వినియోగించలేదని విమర్శించారు. తమ ప్రభుత్వ పథకాలను రద్దు చేసి ప్రజలను నిరాశపరిచారని అన్నారు. అమరావతి అభివద్ధి పనుల్లో అవినీతి జరుగుతోందని జగన్ ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదని, దోపిడీ పెరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారిందని విమర్శించారు. ఈ సందర్భంగా చుండూరు రవికి తన పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజలతో మరింత దగ్గరగా ఉండి, వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని జగన్ సూచించారు.

## యువతకు ఉన్నత విద్యామండలి కొత్త కోర్సులు

**యూజీ అండ్ పీజీ విద్యార్థుల కోసం 39 స్పెషల్ కోర్సులు**

**విజన్ 2047 లక్ష్యంగా కార్యాచరణ**

**ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి**

హైదరాబాద్ : తెలంగాణ యువత కోసం ఉన్నత విద్యామండలి ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ఆధునిక సాంకేతికతకు అనుసంధానం చేస్తూ కొత్త కోర్సులు ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. 'యూజీ అండ్ పీజీ కోర్సెస్ న్యూ అండ్ ఎమెర్జింగ్ ఏరియాస' అనే అంశంపై మంగళవారం టి`సాట్ వేదికగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తాము ప్రతిపాదించే కొత్త కోర్సులకు సంబంధించిన వివరాలు తమ కౌన్సిల్ సభ్యుల సమక్షంలో వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కళలను నిజం చేసేందుకు తెలంగాణలోని అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం సుమారు 39 కోర్సులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి విజన్ లో భాగమైన 2047 లక్ష్యాన్ని పూర్తి చేసే ప్రయత్నంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కొత్త కోర్సులను రూపొందించా మన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు 19 కోర్సులు, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం మరో 10 కోర్సులను తక్షణమే ఉపాధి కల్పించేవిగా ఆచరణలోకి తేబోతున్నామని, ఏఈడీపీ( అప్రెంటీస్ ఎనేబుల్డ్ డిగ్రీ ప్రొగ్రామ్స్)లో భాగంగా మరో 10 కోర్సులు ప్రవేశపెడుతున్నామని స్పష్టం చేశారు. 2030 సంవత్సరానికీ మూడు లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి పబ్లిక్ అండ్ ప్రయివేటు భాగస్వామ్యంతో తెలంగాణాలోని వివిధ రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఏర్పడే అవకాశాలున్నాయని, ఆ ఉద్యోగాలను సాధించేందుకు తెలంగాణ యువతను సిద్ధం చేయాలన్న లక్ష్యంతో ఉన్నత విద్యామండలి పనిచేస్తుందని బాలకిష్టారెడ్డి వివరించారు. కళాశాలల్లో క్వాలిటీ టీచింగ్, మానిటరింగ్, అకడమిక్ పార్టిసిపేషన్, రీసెర్చ్ తదితర అంశాలను తప్పనిసరిగా పాటించాలని చైర్మన్ సూచించారు. వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీ, డాటా సైన్స్ వంటి ప్రత్యేక కోర్సులలో విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు కల్పించే ప్రయత్నంలో భాగంగా యూనివర్సిటీలకు, ఆయా కళాశాలకు తగిన సలహాలు సూచనలు అందిస్తున్నామన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE-CUM - IV JUDICIAL MAGISTRATE OF FIRST CLASS COURT- UPPAL MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT:MEDIPALLY

O.S. NO. 17 OF 2026

Between:
Gyara Yadagiri
... Plaintiffs/Petitioners
AND
1. The Thasildhar – Ghatkesar Mandal
2. All Concerns.
... Defendants/Respondents

NOTICE

To,
All Concerned,
Please take notice that, Plaintiff herein have filed the above suit for Declaration to declare Plaintiff as Legal Heir of deceased Sri Late. Gyara Ramaiah @ Ramulu S/o G. Lachaiah was died on 04-08-1995 due to ill-health at his residence I.e. H. No. 1-31, Korremula Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, If anyone has any objections, make it convenient to appear on 08-06-2026 at 10:30 A.M before the above Hon'ble Court either in person or through your Advocates, failing which the matter will be decided as per Law.
Plaintiff approached the Tahsildar, Ghatkesar Mandal on 11-08-2025 for issuance of Certificate of Legal Heir of his father, Late. Gyara Ramaiah @ Ramulu S/o G. Lachaiah, but the concern has stated that they cannot issue Legal Heirs Certificate as they are bound to follow the Government Order as contemplated in Circular Bearing No.D5/SPL/205 dated 15-01-2006.

(By order of the Court)
M/s KGB LAW SOLUTIONS
KONDRONPALLY GIRI BABU
ADVOCATES
O/o H.No. 3-10-20/79, R.T.C. Colony, Ramanthapur, Hyderabad - 500013.
9063435330/7989987599

# చికెన్ ధరలకు రెక్కలు.. గుడ్డు ధరలు పతనం

**ఉత్పత్తి తగ్గడంతో రైతులకు నష్టం**



**కోదాడ,మార్చి 17(నినాదం):** సూర్యాపేట జిల్లాలో చికెన్ ధరలు పెరుగుతుండగా కోడిగుడ్డు ధరలు మాత్రం పడిపోతున్నాయి. కోళ్ల ఉత్పత్తి తగ్గిపోవడంతో చికెన్ రేట్లు పెరిగాయని పౌల్ట్రీ వ్యాపారులు చెబుతున్నారు. డిసెంబర్, జనవరిలో క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి, మేడారం జాతరల సందర్భంగా స్కిన్‌లెస్ చికెన్ కిలో రూ.300 నుంచి రూ.350 వరకు విక్రయమైంది. ఫిబ్రవరిలో ధర తగ్గి కిలో రూ.250కు చేరింది. అయితే మార్చి ప్రారంభం నుంచి మళ్లీ ధరలు పెరిగి గత నెలతో పోలిస్తే కిలోకు సుమారు రూ.100 వరకు పెరిగింది. రంజాన్ పండుగ సమీపిస్తుండటంతో మాంసం డిమాండ్ పెరిగి ధరలు మరింత పెరిగే అవకాశముందని వ్యాపారులు చెబుతున్నారు.

**గుడ్డు ధరలు పతనం...**
మరోవైపు కోడిగుడ్డు ధరలు తగ్గుముఖం పట్టాయి. మూడు నెలల క్రితం రిటైల్ మార్కెట్లో ఒక్క గుడ్డు రూ.8 నుంచి రూ.9 వరకు విక్రయించగా, ప్రస్తుతం రూ.5.50 నుంచి రూ.6 మధ్య అమ్ముతున్నారు. చలికాలంలో గుడ్ల వినియోగం ఎక్కువగా ఉండటంతో ధరలు పెరుగుతాయని, వేసవిలో తగ్గడం సాధారణమని వ్యాపారులు చెబుతున్నారు. అయితే ఈసారి విదేశీ ఎగుమతులు తగ్గడం కూడా గుడ్డు ధర పతనానికి కారణమైందని పౌల్ట్రీ రంగ ప్రతినిధులు తెలిపారు.

**ఉత్పత్తి తగ్గదల ప్రభావం...**
వేసవికాలంలో పౌల్ట్రీ యజమానులు కోళ్ల పెంపకంపై ఆసక్తి చూపకపోవడంతో ఉత్పత్తి తగ్గింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రోజుకు సుమారు 80 నుంచి 90 టన్నుల చికెన్ వినియోగం ఉంటుంది. జిల్లాలో 60 లక్షల వరకు కోళ్లను పెంచే సామర్థ్యం ఉన్నప్పటికీ ప్రస్తుతం 20 నుంచి 25 లక్షల కోళ్లే పెంచుతున్నట్లు సమాచారం. దీంతో వరంగల్, కరీంనగర్, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, రాజమండ్రి ప్రాంతాల నుంచి కోళ్లను తెప్పిస్తున్నట్లు తెలుస్తోంది..

**నష్టాల్లో పౌల్ట్రీ రైతులు..**
ఉమ్మడి నల్గొండ జిల్లాలో రోజుకు 18 నుంచి 20 లక్షల గుడ్ల వినియోగం జరుగుతోంది. ప్రస్తుతం ఒక్క గుడ్డు ఉత్పత్తికి సుమారు రూ.4.50 ఖర్చవుతుండగా మార్కెట్ ధర రూ.4.20 మాత్రమే ఉండటంతో ప్రతి గుడ్డుపై రైతులకు నష్టం వస్తోంది. దీంతో లేయర్ కోళ్ల పరిశ్రమలు కనీస పెట్టుబడులు కూడా రాని పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆశావర్కర్ల సమస్యలను పరిష్కారిస్తాం

**జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 17 (నినాదం):** జిల్లాలోని ఆశావర్కర్ల సమస్యలను తప్పకుండా పరిశీలించి వారికి పరిష్కారం అందిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో నిరసన తెలుపుతున్న ఆశావర్కర్ల సమస్యలను అడిగి తెలుసుకొని జిల్లా స్థాయిలో పరిష్కరించే సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని అన్నారు. జిల్లాలో పరిష్కారం కాని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి ప్రత్యేక చొరవతో పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తో మీ సమస్యలను చర్చించి నియమ నిబంధనల అనుగుణంగా పరిష్కరిస్తామని తెలిపారు. మీరు ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని తను తప్పకుండా మీ సమస్యలను పరిష్కరిస్తానని అదనపు కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఆశావర్కర్లు సంతోషం వ్యక్తం చేసి తమ సమస్యల, డిమాండ్ లను తెలియజేస్తూ దరఖాస్తును అదనపు కలెక్టర్‌కు అందజేసారు.

# నేషనల్ టార్గెట్ బాల్ పోటీకి ఎంపికైన పేదింటి ఆణిముత్యం



**జవహర్‌నగర్, మార్చి 17 (నినాదం):** ప్రతిభకు పేదరికం అడ్డు కాదని మరోసారి నిరూపితమైంది. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లోని వైఎస్ఆర్ నగర్‌కు చెందిన శారీరక విద్య ఉపాధ్యాయుడు రాంపల్లి మధు జాతీయ స్థాయిలో మరో గొప్ప విజయాన్ని సాధించాడు. తను కష్టపడి సాధించిన ప్రతిభతో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికై సీనియర్ నేషనల్ టార్గెట్ బాల్ పోటీల్లో పాల్గొనబోతున్నాడు. పేద కుటుంబం నుంచి వచ్చిన మధు తన కృషి, పట్టుదలతో క్రీడారంగంలో ముందుకు సాగుతూ అనేక విజయాలు సాధించడం జవహర్ నగర్ వాసులకే కాక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకే గర్వకారణమని పలువురు అభినందిస్తున్నారు. ఆటల్లో ఆణిముత్యమై క్రీడల్లో చిచ్చర పిడుగులా మెరుస్తున్న క్రీడాకారుని ప్రతిభకు జవహర్ నగర్ ప్రజలు జేజేలు పలుకుతున్నారు. 2026వ సంవత్సరంలో రెండోసారి సీనియర్ నేషనల్స్‌కు ఎంపిక కావడం విశేషం. గత జనవరిలో మధ్యప్రదేశ్‌లో జరిగిన డ్యూ బాల్ సీనియర్ నేషనల్ పోటీల్లో తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించిన మధు, ఇప్పుడు టార్గెట్ బాల్ సీనియర్ నేషనల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఏప్రిల్ 3 నుంచి 7 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రుద్రపూర్‌లో జరగనున్న ఈ జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టులో మధు తన ప్రతిభను ప్రదర్శించనున్నారు. మధు సాధించిన ఈ విజయంపై స్థానిక ప్రజలు, క్రీడాభిమానులు స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. తను కష్టపడి సాధించిన ఈ అవకాశంతో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ముఖ్యంగా జవహర్ నగర్ క్రీడాభిమానులు, ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# శామ్‌సంగ్ ఫోన్ల పేరిట భారీ మోసం

**అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు చేసిన శంషాబాద్ పోలీసులు**



**రాజేంద్రనగర్, మార్చి 17(నినాదం):** తక్కువ ధరకే బ్రాండెడ్ స్మార్ట్‌ఫోన్లు ఇస్తామంటూ అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్న ఒక అంతర్రాష్ట్ర ముఠాను శంషాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్, రాజేంద్రనగర్ పోలీసులు ఉమ్మడి ఆపరేషన్‌లో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా శంషాబాద్ జోనల్ అడిషనల్ డీసీపీ ఎగ్బాల్ సిద్ధికి మాట్లాడుతూ ఫోన్లకు బదులు స్పీకర్లు, టంబ్లర్లు పంపిస్తూ గత ఐదేళ్లుగా సుమారు 3,880 మందిని ఈ ముఠా వంచించినట్లు ఆయన తెలియజేశారు. ముఠాకు సూత్రధారి బెంగళూరుకు చెందిన ఎస్. విజయ్ కుమార్ (33). గతంలో తను ఆన్‌లైన్‌లో మొబైల్ ఆర్డర్ ఇచ్చి మోసపోయిన విజయ్ కుమార్, అదే పద్ధతిలో ఇతరులను ఎందుకు మోసం చేయకూడదని పథకం వేశాడు. ఇందుకోసం బెంగళూరు, హైదరాబాద్ కేంద్రాలుగా నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకొని నిందితులు అత్యంత పక్కాగా ప్రజలను నమ్మించేవారు. మంజుల అనే మహిళ నుండి సుమారు లక్ష మంది కస్టమర్ల మొబైల్ నంబర్లను కొనుగోలు చేసేవారు. టెలీకాలర్ల ద్వారా ప్రజలకు ఫోన్ చేసి, కేవలం రూ. 3,500 కే శామ్‌సంగ్ స్మార్ట్ ఫోన్ లభిస్తుందని నమ్మబలికేవారు. కస్టమర్ ఆర్డర్ చేయగానే పోస్టల్ శాఖ ద్వారా పార్సల్ పంపేవారు. అయితే, లోపల ఫోన్ బదులు నాసిరకం బ్లూటూత్ స్పీకర్లు, స్టీల్ టంబ్లర్లు, హెర్బల్ ఉత్పత్తులు ఉంచి పంపించేవారని తెలియజేశారు. ఎస్. విజయ్ కుమార్, వై. శివ కుమార్, ముద్దిన్, శశికాంత్. నలుగురు నిందితులను అరెస్టు చేయగా మరొకరులో ఉన్నారు. 27 ల్యాండ్‌లైన్ ఫోన్లు, 30 బ్లూటూత్ స్పీకర్లు, 133 టంబ్లర్లు, 150 బాక్సుల హెర్బల్ ప్రోడక్ట్స్, 51 సిమ్ కార్డులు రూ. 1.40 లక్షల నగదు రికవరీ చేశారు. ఆన్‌లైన్‌లో తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, అనూహ్యమైన ఆఫర్లను నమ్మి డబ్బులు చెల్లించవద్దని శంషాబాద్ జోన్ అదనపు డీసీపీ ఎం. ఇక్బాల్ సిద్దిఖీ ప్రజలను కోరారు. నిందితులను రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, ఇంకా ఎవరెవరిని మోసం చేశారనే కోణంలో విచారణ జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్సు ఇన్స్పెక్టర్ కె.వెంకటరెడ్డి, ఎస్సైలు నాగరాజు, శేషు, రవికుమార్‌ల బృందం ఆపరేషన్‌లో పాల్గొని విజయవంతం చేశారని అడిషనల్ డిసిపి తెలియజేశారు.

# మొండికుంట అడవిలో కార్చిచ్చు

**అటవీశాఖ అప్రమత్త చర్యలు**

**మానవ నిర్లక్ష్యమే కార్చిచ్చుకు కారణం**

**అటవీ అధికారులు**



**అశ్వాపురం, మార్చి 17 (నినాదం):** అశ్వాపురం మండలం మొండికుంట పెద్దగుట్ట అటవీ ప్రాంతంలో చెలరేగిన కార్చిచ్చును అటవీశాఖ సిబ్బంది అప్రమత్తంగా స్పందించి అదుపులోకి తెచ్చారు. బీట్ ఆఫీసర్ రమేష్ ఆధ్వర్యంలో సెక్షన్ ఆఫీసర్లు, సిబ్బంది సమిష్టిగా పనిచేస్తూ ఫైర్ బ్లోయర్ల సహాయంతో తీవ్ర శ్రమతో మంటలను నియంత్రించారు. ఈ సందర్భంగా బీట్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ అడవుల్లో అగ్ని ప్రమాదాలకు ఎక్కువగా మానవ నిర్లక్ష్యమే కారణమని తెలిపారు. రహదారుల వెంట ప్రయాణించే వారు, పశువుల కాపరులు బీడీలు, సిగరెట్లు నిర్లక్ష్యంగా పడేయడం వల్ల ఎండిన ఆకులకు నిప్పంటుకొని మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయని పేర్కొన్నారు. అటవీ శాఖ అనుమతి లేకుండా అడవుల్లోకి ప్రవేశించడం, కార్చిచ్చుకు కారణమయ్యే చర్యలు చేపట్టడం వంటి వాటిపై కఠినంగా వ్యవహరిస్తామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడవికి నిప్పు పెట్టడం వల్ల చెట్లు, వృక్షజాలం మాత్రమే కాకుండా అడవిలో నివసించే మూగజీవుల ప్రాణాలకు కూడా తీవ్ర ముప్పు ఏర్పడుతుందని, అనేక జంతువులు నివాసాలు కోల్పోయి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. కార్చిచ్చు నివారణకు అటవీశాఖ ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తూ అటవీ ప్రాంతాల్లో గస్తీ పెంచినట్లు పేర్కొన్నారు. ఎక్కడైనా మంటలు గమనించిన వెంటనే అటవీశాఖకు సమాచారం అందించాలని ప్రజలను కోరుతూ, “అడవిని కాపాడటం మనందరి బాధ్యత -- ఒక చిన్న నిర్లక్ష్యం భారీ నష్టానికి దారి తీస్తుంది” అని సూచించారు.

# సమగ్ర భూ రీ-సర్వే చేయించుకోవాలి





**కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 17 (నినాదం):** భూములకు సంబంధించిన వివాదాలు తగ్గించి రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీ-సర్వే కార్యక్రమంలో రైతులు తప్పనిసరిగా పాల్గొని తమ భూములను రీ సర్వే చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు.

భూములకు సంబంధించిన సమస్యలు, సరిహద్దు వివాదాలు తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీ-సర్వే కార్యక్రమాన్ని రైతులు వినియోగించు కోవాలన్నారు. మంగళవారం నాగలిగిద్ద మండలంలోని వల్లూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని భూముల రీ--సర్వేపై గ్రామ ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఎంపిక చేసిన 17 గ్రామాల్లో సమగ్ర భూ రీ-సర్వే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ మరియు అటవీశాఖ అధికారుల సమన్వయంతో ఆధునిక రోవర్ సాంకేతికతను వినియోగించి వ్యవసాయ భూముల రీ--సర్వే నిర్వహించి, భూముల ఖచ్చితమైన హద్దులను నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత భూములపై ఉన్న అనేక వివాదాలు తగ్గి రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. భూముల కొలతలు సరిగ్గా నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో భూ రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూములను రీ--సర్వే చేయించుకుంటే భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అవినాష్ నాయక్, తహసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ మార్కెట్ యార్డ్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**హుస్నాబాద్, మార్చి 17 (నినాదం):** మొక్కజొన్న రైతుల సౌకర్యార్థం మంగళవారం హుస్నాబాద్ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు మొక్కజొన్న రైతులు ఉపయోగించుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొక్కజొన్న కొనుగోలుపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ మరియు సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడి రైతులు పండించిన మొక్కజొన్న అమ్మకానికి ఇబ్బంది కలగకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుండి కనీస మద్దతు ధరతో మొక్కజొన్నను కొను గోలు చేయాలని కోరగా వెంటనే స్పం దించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మంగళవారం నుండి మొక్కజొన్నను కొనుగోలు చేసేందుకు అనుమతివ్వగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మిలు, బొలిశెట్టి శివయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, మార్క్ఫెడ్ అధికారులతో కలిసి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్నల కొనుగోలు ప్రారంభించారు అదేవిధంగా రైతులకు ఇబ్బంది కలుగకుండా జిల్లా వ్యాప్తంగా మరియు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే పూర్తిస్థాయిలో మొక్కజొన్న కొనుగోలు కు చర్యలు తీసుకోవడం జరుగు తుందని రైతులు ఆందోళన చెందరాదని మంత్రి పొన్నం తెలిపారు.

# బాధితులకు అండగా ఉంటాం

**చట్టాలపై అవగాహన పెంచుకోవాలి**

**దళిత జర్నలిస్టు శేఖర్‌కు న్యాయం జరగాలి**

**మల్లేష్ కేసును ఉధృతం చేస్తాం**

**దళిత స్త్రీ శక్తి వ్యవస్థాపకులు గడ్డం ఝాన్సీ**



**చేవెళ్ల: మార్చి17(నినాదం):** అన్యాయానికి గురైన బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని, ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని దళిత స్త్రీ శక్తి వ్యవస్థాపకులు గడ్డం ఝాన్సీ పిలుపునిచ్చారు. ఇటీవల దాడికి గురైన దళిత జర్నలిస్టు శివగళ్ల శేఖర్ చేవెళ్లలోని నివాసాన్ని మంగళవారం హైదరాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ బుజ్జిబాయ్‌తో కలిసి సందర్శించారు. శేఖర్‌ను పరామర్శించి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గడ్డం ఝాన్సీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. చేవెళ్ల నియోజక వర్గంలోని పలు ప్రాంతంలో నిత్యం దళితులపై దాడులు జరుగుతునే ఉన్నాయని, వాటిని అరికట్టే ప్రయత్నం చేస్తున్నామని వారు చెప్పారు.

**ఒత్తిళ్లకు లొంగవద్దు:**
కేసుల విషయంలో పోలీసులు, స్థానిక నాయకులు లేదా ఇతరుల నుంచి ఒత్తిళ్లు వచ్చే అవకాశం ఉందని, వాటికి లొంగకుండా చట్టంపై నమ్మకంతో పోరాడాలని సూచించారు. అదే విదంగా నిందితులు డబ్బు ఆశచూపి కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తారని, అటువంటి ప్రలోభాలకు గురికావద్దని హెచ్చరించారు. బాధితులకు ప్రభుత్వం నుంచి అందే చట్టపరమైన ఆర్థిక సహాయంపై ఆమె అవగాహన కల్పించారు.

**ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం:**
షాబాద్ మండలం బొబ్బిలిగామ గ్రామానికి చెందిన తాళ్లపల్లి మల్లేష్‌పై జరిగిన దాడి గురించి కూడా ఆమె ఆరా తీశారు. నిందితులకు కఠిన శిక్ష పడే వరకు అవసరమైతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బాధితులకు దళిత స్త్రీ శక్తి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ధైర్యంగా పోరాడాలని ఆమె భరోసా ఇచ్చారు.

# కోటి రూపాయల దోపిడీ కేసును చేదించిన పోలీసులు





**నలుగురు నిందితుల అరెస్ట్**

**కూకట్‌పల్లి, మార్చి 17 (నినాదం) :** నగరంలోని కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపిన కోటి రూపాయల నగదు దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారితో సహా నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా, మరో ఐదుగురు పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి దోచుకున్న సొమ్ములో కొంత భాగాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. పాతబస్తీ బహదూర్‌పురాకు చెందిన మహ్మద్ ఖుస్రోద్దీన్ సిద్రా ఎంటర్‌ప్రైజెస్ అనే సంస్థలో ఏసీ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. సదరు సంస్థ యజమాని సూచనల మేరకు ఖుస్రోద్దీన్, ఫిర్యాదుదారుడైన అజీముద్దీన్ కలిసి హవాలా రూపంలో పెద్ద మొత్తంలో నగదును సేకరిస్తుంటారు. కేవలం 10 రూపాయల నోటును టోకెన్‌గా చూపించి ఈ లావాదేవీలు జరుపుతుంటారు. ఈ క్రమంలో యజమాని చేసేవన్నీ అక్రమ లావాదేవీలని, ఆ డబ్బును కొట్టేసినా యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయలేడని భావించిన ఖుస్రోద్దీన్ ఒక పథకం వేశాడు. ఈ నెల 17న కూకట్‌పల్లిలో ఒక వ్యక్తి వద్ద నుంచి కోటి రూపాయల నగదు తీసుకోవాలని యజమాని వీరికి సూచించారు. ఇదే అదనుగా భావించిన ఖుస్రోద్దీన్ తన స్నేహితుడైన డ్రైవర్ ఒమర్ షరీఫ్ కు సమాచారం అందించాడు. ఒమర్ షరీఫ్ మరికొందరు అనుచరులైన అబ్దుల్ హమీద్, గౌస్ సద్దాం ఇతరులతో కలిసి దోపిడీకి స్కెచ్ వేశాడు. బాధితులు కూకట్‌పల్లిలో కోటి రూపాయల నగదును ఒక బాక్సులో తీసుకుని ద్విచక్ర వాహనంపై వస్తుండగా నిందితులు వారిని అడ్డుకున్నారు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం బాధితులపై కారం పొడి చల్లి వారిని భయపెట్టి కోటి రూపాయల నగదు ఉన్న బాక్సుతో ఉడాయించారు. బాధితుడు అజీముద్దీన్ ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. బాలానగర్ సీసీ బృందాలతో కలిసి రంగంలోకి దిగిన పోలీసులు సాంకేతిక ఆధారాల సాయంతో నిందితులను గుర్తించారు. మహ్మద్ ఒమర్ షరీఫ్,మహ్మద్ గౌస్ సద్దాం, అబ్దుల్ హమీద్, మహ్మద్ ఖుస్రోద్దీన్ లను అరెస్ట్ చేశారు. చోటు, సల్మాన్, గౌస్, జీషన్ మరియు జమ్ముల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

హవాలా నగదు అని తెలిసి పక్కా ప్లాన్‌తో ఈ దోపిడీకి పాల్పడ్డారు. నిందితుల నుంచి నగదును స్వాధీనం చేసుకున్నామని. మిగిలిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. పక్కా ప్లాన్‌తో మిరపపొడి చల్లి లక్షలాది రూపాయలు దోచుకున్న ముఠాను కూకట్‌పల్లి పోలీసులు కేవలం 24 గంటల్లోనే చుట్టుముట్టారు. నిందితులు విమానంలో లక్నోకు పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా శంషాబాద్ విమానాశ్రయంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. మహ్మద్ ఖుస్రూద్దీన్, అజీముద్దీన్ అనే వ్యక్తులు నగదుతో వెళ్తుండగా, నిందితుడు మహ్మద్ ఉమర్ షరీఫ్ తన అనుచరులతో కలిసి వారిని వెంబడించారు. పిల్లర్ నంబర్ 836 సమీపంలో నిందితులు బాధితుల కళ్లలో మిరపపొడి చల్లి దాడి చేశారు. ఈ క్రమంలో బైక్ నియంత్రణ కోల్పోయి బస్సును ఢీకొనడంతో బాధితులు కింద పడిపోయారు. ఇదే అదనుగా భావించిన ఉమర్ షరీఫ్ వారి వద్ద ఉన్న నగదు సంచిని లాక్కొని పరారయ్యాడు. దోపిడీ సమయంలో నిందితుల్లో ఒకరైన సద్దాం కూడా మిరపపొడి ప్రభావంతో కింద పడిపోయాడు. భయంతో అతను తన హోండా యాక్టివా వాహనాన్ని అక్కడే వదిలేసి మిగతా వారితో కలిసి పారిపోయాడు. గస్తీలో ఉన్న కానిస్టేబుల్ వైభవ్ ఈ విషయాన్ని వెంటనే పైఅధికారులకు తెలియజేశారు. సంఘటనా స్థలంలో దొరికిన వాహనం వివరాల ఆధారంగా అది సద్దాం తల్లి ఫాతిమా పేరు మీద ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు లక్నోకు విమానంలో పారిపోతున్నట్లు సమాచారం అందడంతో, కూకట్‌పల్లి డీసీపీ రీతిరాజ్ నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని ముగ్గురు ప్రధాన నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుండి ఫ్లైట్ టికెట్లతో కలిపి రూ. 77,78,195 నగదు, ఒక హోండా యాక్టివా, ఐదు సెల్ ఫోన్లు మరియు లక్నోకు వెళ్లే విమాన టికెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరో ఐదుగురు నిందితులు చోటు, సల్మాన్, గౌస్, జీషన్, జమ్ము ఇంకా పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. అత్యంత వేగంగా స్పందించి కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం

**మైనింగ్ శాఖ పిఓ**



**చెన్నూరు, మార్చి 17(నినాదం):** అక్రమ ఇసుక దందాపై తమ దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా మైనింగ్ శాఖ పిఓ తెలిపారు. చెన్నూరు మండలంలోని చింతలపల్లి గ్రామ సమీపంలో నడుస్తున్న ఇసుక క్వారీల్లో ఎటువంటి అక్రమ ఇసుక దందా నడవడం లేదన్నారు.ఒకవేళ నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడి స్పష్టం చేసారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే సహించేది లేదన్నారు. క్వారీ యజమానులు తమకున్న ఆదేశాల మేరకే ఇసుక క్వారీ నడపాలని,అలా కాకుండా అక్రమాలకు పాల్పడితే ఇసుక క్వారీ యజమానులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# రైతులకు ప్రకృతి అవగాహన సదస్సు

- **ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్ హాజరు**



**చేగుంట, మార్చి 17 (నినాదం):** మాసాయిపేట మండలంలో సోమవారం నాడు ప్రకృతి వ్యవసాయం పైన రైతులకు అవగాహన కల్పించిన జిల్లా వ్యవసాయ అధికారి దేవ కుమార్ ఆధ్వర్యంలో,రైతు నేస్తం లో భాగంగా మండలం స్థానిక రైతువేదిక లో రైతులకు ప్రకృతి వ్యవసాయం రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రకృతి వ్యవసాయం పైన వీక్షించ నైనది. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లు, రైతులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ టెక్నికల్ అధికారి యాదగిరి , వ్యవసాయ అధికారి వి.కవిత , హంకిపేట్ సర్పంచ్ దీప్తి, బొమ్మరం సర్పంచ్ రమేష్ , వ్యవసాయ విస్తరణ అధికారి రజిత, రైతులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# వడగాలి వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**సిద్దిపేట, మార్చి 17( నినాదం):** అకాల గాలి దుమారం మూలంగా పంట చేలు నెలకొరిగి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని . మండలంలోని వెంకటరావుపేటలో సోమవారం రాత్రి వడగాలి మూలంగా నష్టపోయిన మండలంలోని వివిధ గ్రామాల మొక్కజొన్న పంట చేలును పెద్ద ఎత్తున గాలి వీయడంతో చేతికి వొచ్చిన మొక్కజొన్న చేలు నేలకు ఒరిగిందని, అలాగే మామిడి కాయలు నేలకు రాలడంతో తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు పంట చేలు పడిపోయాయని పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు విజ్ఞప్తి చేశారు.

# యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 17 (నినాదం):** జిల్లాలోని విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డితో కలిసి ఎన్‌కార్డ్ నార్కోటిక్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ జిల్లాలో కళాశాలలు, నిర్మాణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలల స్థాయిలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి నెల చివరి రోజున నిర్వహించే సివిల్ రైట్స్ డే సందర్భంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో విద్యాశాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖలు పోలీసు శాఖతో సమన్వయంతో పాల్గొనాలని సూచించారు. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ నార్కోటిక్స్ కమిటీలను యాక్టివేట్ చేయాలని పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులను జిల్లా వ్యాప్తంగా కల్లు దుకాణాలలో మైనర్లకు కల్లు విక్రయం జరగకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన విషయంపై విచారించారు. దీనికి సంబంధించి అన్ని దుకాణాలను తనిఖీ చేసి, మైనర్లకు విక్రయం జరగకుండా చర్యలు తీసుకున్నామని, ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేయించామని అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సమాజాన్ని కాపాడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా జూన్ 1న ప్రతి మండలంలో నాలుగు గ్రామాలలో డ్రగ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ రోజున మొత్తం 15 మంది డీఎస్పీలు జిల్లాకు వచ్చి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారని, గ్రామాల వివరాలను ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్, డీఈవో అబ్దుల్ ఘని, సంక్షేమ అధికారిని సుధారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు

# ఆస్తి పన్ను చెల్లించని వారిపై కఠిన చర్యలు ఉంటాయి

**మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్**



**మిర్యాలగూడ మార్చి 17(నినాదం ):** మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఆస్తిపన్ను చెల్లించని వారి ఆస్తులకు విద్యుత్, తాగు నీటి సరఫరా నిలిపి వేయనున్నట్లు, విధులకు ఆటంకం కలిగిస్తే పోలీసు కేసులు పెడ్తామని మునిసిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మునిసిపల్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునిసిపల్ పరిధిలోని సుమారు 27,000 ఇళ్ల యజమానులలో సుమారు 12,900 యజమానులకు గత సంవత్సరం నుండి ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాలని తమ సిబ్బంది వారిని కలిసి నోటీసులిచ్చి చెప్పారన్నారు. మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో సుమారు 20.53కోట్ల రూపాయలు ఆస్తిపన్ను బకాయిలున్నాయని, వాటిలో ఈ ఏడాది ఆస్తి పన్ను డిమాండ్ 9.5కోట్ల రూపాయలు కాగా వాటిలో మరో 5.05కోట్ల రూపాయలు మార్చి 31లోగా వసూలు చేస్తే 15వ ఫైనాన్స్ నుండి రూ.10కోట్లు గ్రాంట్ వచ్చే అవకాశం ఉందని అందుకు వసూళ్లను వేగవంతం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు రూ.7.03కోట్లు 34 శాతం వసూలు చేశామన్నారు. పట్టణంలో అపోలో ఆసుపత్రి భవనం యాజమాన్యం రూ.10లక్షలు బకాయి ఉన్నారని రెడ్ నోటీసు ఇచ్చామని చెల్లించకుంటే జప్తు చేస్తామని తెలిపారు. సుమారు 500 మొండి చెల్లింపు దారులున్నారని వారికి నోటీసులిచ్చామన్నారు. ఉగాది, రంజాన్ అనంతరం వసూళ్లు వేగవంతం చేస్తామని తెలిపారు. ఇప్పటికే నోటీసులిచ్చిన ఇళ్ల యజమానులు చెల్లించకుంటే జప్తులు చెపడతామని తెలిపారు. అదేవిదంగా మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లోని 88 షాపుల నిర్వాహకులు అద్దె బకాయిలు సుమారు 90లక్షల రూపాయల వరకు అద్దె బకాయి ఉన్నారని చెల్లించకుంటే స్వాధీనం చేసుకుంటామని ఆయన అన్నారు. అద్దె చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. నేతాజీ కూరగాయల మార్కెట్ మునిసిపల్ స్థలమని వాటిపై కూడ పన్ను వసూలు చేస్తామని ఆయన అన్నారు.

# పోలీసు విధుల్లో ఒత్తిడిని జయించేందుకు క్రీడలు ఉత్తమ మార్గం






**-క్రీడలు శారీరక దృఢత్వం మానసిక ధైర్యం పెంపొందిస్తాయి**

**-జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్.ఎస్. చౌహాన్**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 17 (నినాదం) :** పోలీసు విధుల్లోని ఒత్తిడిని జయించేందుకు క్రీడలు అత్యుత్తమ మార్గమని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం క్రమశిక్షణ పెంపొందిస్తాయని జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్.ఎస్. చౌహాన్ అన్నారు. మహబూబ్ నగర్ లో జోన్7 పరిధికి చెందిన 5 జిల్లాల పోలీసు క్రీడాకారులు సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ వేదికగా ఫిబ్రవరి 16 నుండి 21 వరకు 4వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ జరిగాయి. ఇందులో జోగులాంబ జోన్-7 పోలీసు క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచి మొత్తం 40 పతకాలు సాధించారు. వీటిలో 14 బంగారు పథకాలు, 10 వెండి పథకాలు, 16 కాంస్య పతకాలు సాధించి జోగులాంబ జోన్ కు గర్వకారణంగా నిలిచిన పోలీసు క్రీడాకారులకు మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విజేతలను జోగులాంబ జోన్ -7 క్రీడల నోడల్ అధికారి వనపర్తి జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్, నారాయణపేట్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి లను టీమ్స్ ఇంచార్జులు వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ, వనపర్తి సీఐ సుగంధ రత్నం, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, జగన్, విజేతలను జోగులాంబ జోన్ -7 డిఐజి కార్యాలయంలో డిఐజి ఎల్ ఎస్. చౌహాన్ ప్రత్యేకంగా అభినందించి క్రీడాకారులకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, పతకాలు సాధించిన వారు జాతీయ స్థాయిలో రాణించేలా మరింత పట్టుదలతో కృషి చేయాలని కోరారు. ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. పోలీసు శాఖలో విధులు ఎంత కఠినమైనవైనా అదే సమయంలో క్రీడల్లో కూడా మంచి ప్రతిభ కనబరచడం అభినందనీయమని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో పతకాలు సాధించి జోన్-7 కు మంచి పేరు తీసుకువచ్చిన క్రీడాకారులందరిని ఆయన అభినందించారు. భవిష్యత్తులో కూడా మరింత కృషి చేసి రాష్ట్ర పోలీస్ శాఖకు మరింత కీర్తి తీసుకురావాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. పోలీస్ శాఖ తరఫున క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు.




# మసీదు ఇమామ్‌లకు రంజాన్ తోఫా పంపిణి

**పెబ్బేరు, మార్చి 17 (నినాదం):** వనపర్తి జిల్లా పెబ్బేరు: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పెబ్బేరు పట్టణంతో పాటు పరిసర 9 గ్రామాల మసీదు ఇమామ్‌లకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలను శాలువాలతో సత్కరించి రంజాన్ తోఫాలను అందజేశారు. రంజాన్ మాసం సాంప్రదాయాలను కాపాడుతూ సామాజిక ఐక్యతను బలోపేతం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని నేతలు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. అవసరమైన కుటుంబాలకు సహాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు పర్వీన్ షకీల్, జమ్మలమ్మ, శివ సాయి, తాటికొండ కృష్ణ, భాగ్యలక్ష్మి శివ,మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, రణధీర్ రెడ్డి, వినయ్ కుమార్ సహా పలువురు ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కళలు మానసిక ఆనందాన్ని ఇస్తాయి

**పెబ్బేరు, మార్చి 17 (నినాదం) :** కళలు, సాహిత్యం మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో మంగళవారం పెబ్బేరులో జిల్లా రంగస్థల కళాకారులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ "కళ కళ కోసం కాదు ప్రజల కోసం"అన్న నానుడిని అనుసరించి కళాకారులు ప్రజల ఆనందం కోసం, మానసిక ఉల్లాసం కోసం తమ కళల్ని ప్రదర్శిస్తారని అన్నారు. అలా అభినయాన్ని తమ ప్రవృత్తిగా స్వీకరించి గత యాభై ఏళ్లుగా సరస్వతీ కళా సమితి ద్వారా పౌరాణిక, జానపద చారిత్రక నాటకాలను పెబ్బేరు కళాకారులు ప్రదర్శించడం అభినందనీయమని శంకర్ గౌడ్ కొనియాడారు. ఆనాటి నుంచి నేటి వరకు రంగస్థల కళకు సేవలందిస్తున్న జిల్లా కళాకారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎల్.ఉమామహేశ్వర్, సర్వారెడ్డి, సితార వెంకటేశ్వర్లు తదితరులను శంకర్ గౌడ్ శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళావేదిక ప్రతినిధులు వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్, రాములు, గోవర్ధన్ చారి, శ్రీనివాస్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు



# నిషేధిత గంజాయి పట్టివేత

**- ముగ్గురి అరెస్ట్...1.5కిలోలు స్వాధీనం**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సీసీఎస్ టీం భూపాలపల్లి పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో నిషేధిత గంజాయితో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో భూపాలపల్లి జిల్లా బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురినీ మంగళవారం అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద నుంచి 1 కిలో 500 గ్రాముల నిషేధిత గంజాయి లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో భూపాలపల్లి జిల్లా ఎండీ క్వార్టర్స్‌కు చెందిన మహమ్మద్ పర్వేజ్, గాంధీనగర్‌కు చెందిన దిండి సాయితిరుమల్, రాంనగర్‌కు చెందిన కుర్రి చరణ్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.75వేలు ఉంటుందని తెలిపారు. ఇద్దరు నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. మూడో వ్యక్తి మైనర్ కావడంతో అతన్ని జువెనైల్ కోర్టు ముందు హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించేందుకు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని తెలిపారు. నిషేధిత మాదకద్రవ్యాల విక్రయం లేదా రవాణా గురించి ఎవరైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 8712658111 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. సీఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఈ తరహా అక్రమ కార్యకలాపాలపై నిర్భయంగా సమాచారం అందించాలని కోరారు. ఎస్ఐ సాంబ మూర్తి మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 సమాచారమివ్వాలన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవనం ప్రారంభించేందుకు చర్యలు





**వనపర్తి ప్రతినిధి, మార్చి 17 (నినాదం)** ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవనంలో వెంటనే విద్యార్థులకు తరగతులు ప్రారంభించేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ కొత్త భవనాన్ని సందర్శించి భవనంలో కొనసాగుతున్న ఫినిషింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా భవనంలోని పలు విభాగాలను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే10 రోజుల్లోనే మెడికల్ కాలేజీని కొత్త భవనంలోకి షిఫ్ట్ చేసి విద్యార్థులకు తరగతి గదులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు. ప్రస్తుతం కళాశాల కొనసాగుతున్న భవనం నుంచి అవసరమైన పరికరాలను త్వరితగతిన కొత్త భవనానికి తరలించాలని సూచించారు. అలాగే ఆర్ అండ్ బి అధికారులకు భవనంలో ఎటువంటి లీకేజీలు లేకుండా చూసుకోవాలని, ప్రతి గదికి గది నంబర్లతో కళాశాల ఆవరణలో సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సౌకర్యార్థం తరగతి గదులు, ప్రయోగశాలల్లో అవసరమైన అన్ని పరికరాలను సిద్ధం చేయాలని కోరారు. త్వరలోనే ఈ భవనానికి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు కేటాయించిన స్థలాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. స్కూల్ భవనాల నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులు ప్రణాళిక ప్రకారం కొనసాగించాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్, ఆర్ అండ్ బి కార్యనిర్వాహక ఇంజనీర్ దేశ్య నాయక్, ఈ డబ్ల్యూ ఐ డి సి కార్యనిర్వాహక ఇంజనీర్ రామచందర్, ఇతర అధికారులు ఉన్నారు.

# ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి



**-ట్రాఫిక్ సమస్యలకు ప్రత్యేక ప్రణాళిక**

**-పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి**

**-ఎస్పీ నరసింహా..**

**కోదాడ,మార్చి 17(నినాదం):** ఫిర్యాదులపై వెంటనే స్పందించి కేసులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశించారు. కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, ఫిర్యాదుల పరిష్కారం, కేసుల దర్యాప్తు, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల సమస్యలపై వెంటనే స్పందించి భరోసా కల్పించాలని, కేసులు పెండింగ్ లేకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, సామాజిక భద్రతపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై వ్యాపారులు వస్తువులు పెట్టి విక్రయించడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అలాంటి ఆక్రమణలను నివారించాలని ఆదేశించారు. రంజాన్, ఉగాది పండుగల సందర్భంగా ప్రజలు సోదరభావంతో, మత సామరస్యంతో ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ కోరారు. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐలు సుదీర్, చిన్న మాల్సూర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో గొంతు నొక్కే ప్రయత్నం

**-సీఐటీయూ జిల్లా కోశాధికారి గుండు సురేష్**

**కోదాడ, మార్చి 17(నినాదం):** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నిర్వహించిన "చలో హైదరాబాద్" కార్యక్రమానికి తరలివెళ్లిన, రాష్ట్ర నాయకులను, అనంతగిరి మండల పంచాయతీ కార్మికులను అంబర్‌పేట్ పోలీసులు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని సీఐటీయూ జిల్లా కోశాధికారి గుండు సురేష్ అన్నారు. ఈ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. మంగళవారం అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో ఆయన మాట్లాడుతూ...కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసుకునే హక్కును హరించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఉదయం 9 గంటల నుంచి సుమారు 8 గంటలపాటు పోలీస్ స్టేషన్లలో నిర్బంధించి ఇబ్బందులకు గురిచేసినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత ఉద్యమాలను అణచివేయడం సరికాదన్నారు. ప్రభుత్వం మార్చి 2న జారీ చేసిన మెమోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు నేరుగా వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని కోరారు. అలాగే వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్మికుల భద్రత కోసం రోజుకు ఒక పూట మాత్రమే పని కల్పించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

# ర్యాగింగ్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలే





**- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యార్థులు ర్యాగింగ్ వంటి చర్యలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. భూపాలపల్లి జిల్లాలోని గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ర్యాగింగ్ వంటి అనుచిత చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ర్యాగింగ్ నిషేధానికి సంబంధించి అమల్లో ఉన్న చట్టాల ప్రకారం, ర్యాగింగ్ ఒక శిక్షార్హ నేరమని, దీనికి పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. మెడికల్ విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే వైద్యులుగా ఎదగాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని పేర్కొంటూ, పరస్పర గౌరవం, సహకారం మరియు స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు. అలాగే, ర్యాగింగ్ కారణంగా విద్యార్థులు మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతారని తెలిపారు. అందువల్ల కాలేజీ ప్రాంగణంలో సురక్షితమైన, ప్రశాంతమైన విద్యా వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినట్లయితే లేదా అలాంటి ఘటనలు గమనించినా వెంటనే కాలేజీ యాజమాన్యం లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అవసరమైతే యాంటీ ర్యాగింగ్ హెల్ప్‌లైన్ నంబర్ 1800-180-5522 లేదా డయల్ 100 వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా. కే. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ కే. రాజేష్ (అడ్మినిస్ట్రేషన్), వైస్ ప్రిన్సిపాల్ డా. బి. శ్రీధర్ రావు (అకాడమిక్), అధ్యాపకులు, పోలీస్ అధికారులు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజానికి చీడలా.. డ్రగ్స్ మహమ్మారి!

సంపాదకీయం

ఉడ్తా పంజాబ్... పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది.గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించు కోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి. ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచేయాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత శనివారం రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సవిపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫఎసఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంఛర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధి కారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ నక్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తిస్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళ్లు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినప్పుడు తాను సిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చా నని బెంగళూరుకు చెందిన కౌషిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తు మందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని శనివారం జరిగిన పార్టీలో తీసుకున్నారా...? అంతకు ముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పరీక్షలు చేసినపుడు ఆరుగురు డ్రగ్స్ వాడగా, అందులో ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తంగా ఈ కేసుతో పాటు గతంలో పట్టుబడ్డ కేసులను కూడా విచారించాలి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డవారు డ్రగ్స్ పార్టీలకు అలవాటు పడుతున్నారు. తెలంగాణ లో గతంలో సినీ రంగాన్ని కూడా మాదకద్రవ్యాల కేసు ఓ కుదుపు కుదిపింది. కానీ ఆ కేసు ఆచూకీ లేకుండా పోయింది. వీటిని ఇలాగే వదిలేస్తే రేపు సమాజానికి సవాల్‌గా మారుతుందని గుర్తించాలి. ఉడ్తా పంజాబ్ కాదు..ఉడ్తా తెలుగు రాష్ట్రాలుగా మారినా ఆశచర్యం లేదు. గంజాయి, డ్రగ్స్‌పై రాజకీయ కేసులే కాకుండా మామూలుగా కూడా ఎక్కడా ఎవరు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజం చెడిపోక ముందే మేల్కోవాలి.

# మీ సాయం మాకక్కర లేదు..



**అమెరికా చాలా శక్తివంతమైన దేశం**
**హర్మోజ్ జలసంధి వ్యవహారం చూసుకుంటాం**
**మిత్ర దేశాలకు ట్రంప్ ఘాటు హెచ్చరిక**

వాషింగ్టన్ :
హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం విడియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంత ప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ విషయంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. 'మాకు ఎవరి అవసరమూ లేదు. అమెరికా శక్తిమంతమైన దేశం. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు. యుద్ధ నౌకలను పంపించాలన్న ట్రంప్ అభ్యర్థనపై నాటో దేశాలు ఆచితూచి స్పందించిన విషయం తెలిసిందే. యుద్ధ నౌకలను పంపే విషయమై చర్చలు జరుగుతున్నాయని యూకే పేర్కొంది. జపాన్ కూడా దాదాపుగా ఇదే ప్రకటన చేసింది. తమకు యుద్ధ నౌకలను పంపే యోచనే లేదని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. అసలు తమను ఈ విషయమై ఎవరూ సంప్రదించలేదని కూడా ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ పేర్కొన్నారు. ఇక ట్రంప్ అభ్యర్థనను జర్మనీ నిర్ద్వంద్వంగా తోసి పుచ్చింది. యుద్ధం ప్రారంభించే ముందు అమెరికా గానీ ఇజ్రాయెల్ గానీ తమను సంప్రదించలేదని జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు కొన్ని చట్టపరమైన పరిమితులు ఉన్నాయని చెప్పారు. ఐక్యరాజ్య సమితి, ఐరోపా సమాఖ్య, నాటో నుంచి తమకు అనుమతులు లేవని చెప్పారు. ఇరాన్ విషయంలో నాటో దేశాల నుంచి తాను ఆశించిన స్పందన లేకపోవడంతో ట్రంప్ గతంలోనూ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమిలో భాగమైనా కూడా వారు అమెరికాకు సాయం చేసేందుకు ముందుకు రావట్లేదని అన్నారు. సమిష్టి రక్షణ బాధ్యతను పట్టించుకోవట్లేదని విమర్శించారు. హోర్ముజ్ జలసంధిని పట్టించుకోకపోతే నాటో దేశాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని కూడా హెచ్చరించారు. అమెరికా`ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్రమవుతుండటంతో చమురుపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో చమురు నౌకల రవాణాపై ఇరాన్ పట్టు సాధించడంతో ఇంధన భయాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అక్కడికి యుద్ధ నౌకలను పంపాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపును మిత్ర దేశాలతో పాటు చైనా తోసిపుచ్చాయి. నాటో కూటమి కూడా ముందుకురాలేదు. ఈ దేశాలు నౌకలను పంపినా, పంపకపోయినా అన్ని విషయాలను గుర్తుంచుకుంటామని ట్రంప్ బెదిరింపు ధోరణిలో మాట్లాడిన సంగతి తెలిసిందే. తన చైనా పర్యటననూ వాయిదా వేసుకుంటానని హెచ్చరించారు.

# అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం

**కాబూల్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి**
**దాడిలో 400 మంది మృత్యువాత**
**మంటల్లో చిక్కుకున్న ఆస్పత్రి భవనం**
**దాడి ఘటనను తోసిపుచ్చి పాక్ ప్రభుత్వం**



**కాబూల్,మార్చి17(నినాదం):**

అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి చేసిందని.. ఈ దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని తాలిబన్లు ప్రకటించారు. ఈ దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలా ఉంటే.. అఫ్గాన్ ప్రభుత్వ ఆరోపణల్ని పాకిస్థాన్ కొట్టిపడేసింది. కాబూల్‌లోని ఏ ఆస్పత్రిని కూడా తాము టార్గెట్ చేసుకోలేదని పేర్కొంది. అఫ్గానిస్థాన్ చెప్పేదాంట్లో నిజాలు లేవంది. ఇదిలా వుంటే పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ఘర్షణలు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరుపక్షాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని.. పాక్ సైనికులు జరిపిన కాల్పుల్లో నలుగురు అఫ్గాన్ సైనికులు చనిపోయినట్లు ఆ దేశాధికారులు చెప్పారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే కాబుల్‌లోని ఆస్పత్రిపై వైమానిక దాడికి పాల్పడినట్లు అఫ్గాన్ ఆరోపించింది.'కాబుల్‌లోని డి అడిక్షన్ సెంటర్‌పై పాక్ వైమానిక దళం దాడి చేసింది. ఈ దాడిలో భారీ ప్రాణ నష్టం జరిగింది. చాలా మంది గాయపడ్డారు. పాకిస్థాన్ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. దీనికి తగిన గుణపాఠం చెబుతాం' అని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దాడి అనంతరం ఆస్పత్రిలో భారీ పేలుడు సంభవించడంతో.. ఆకాశంలోని భారీగా మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. మరో వీడియాలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాబూల్‌లోని డ్రగ్స్ రిహాబిలేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై సోమవారం రాత్రి 9 గంటలకు పాక్ వైమానిక దాడి జరిపిందని ఆఫ్గానిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి భవనం చాలావరకు ధ్వంసమైందని పేర్కొన్నారు. దాడుల్లో 400 మంది వరకు మరణించారని.. సుమారు 250 మంది గాయపడ్డారని చెప్పారు. వైమానిక దాడులతో ఆస్పత్రి భవనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని.. వాటిని అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దాడిలో మాదక ద్రవ్యాలకు బానిసలైన వారి చికిత్స కోసం ఉపయోగిస్తున్న పరికరాలు చాలా వరకు ధ్వంసమయ్యాయని అఫ్గాన్ ఆరోగ్య శాఖ ప్రతినిధి షరాఫత్ జమాన్ తెలిపారు. మృతుల్లో ఎక్కువగా రోగులే ఉన్నారని పేర్కొన్నారు. కాగా, పాక్ దాడిని ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తీవ్రంగా ఖండించారు. ఇది సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించే చర్యేనని అభివర్ణించారు. కాబూల్‌లోని ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేశారని ఆఫ్గానిస్థాన్ చేసిన ఆరోపణలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఆస్పత్రి లక్ష్యంగా ఎటువంటి దాడులు జరపలేదని స్పష్టం చేసింది. తాలిబాన్ సైనిక స్థావరాలు, ఆయుధ గోదాములు, ఉగ్రవాద మద్దతు కేంద్రాలే లక్ష్యంగా కచ్చితమైన దాడి చేశామని పాకిస్థాన్ సమాచార మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పౌరులకు, ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండానే జాగ్రత్త పడుతూనే దాడులు చేశామని స్పష్టం చేసింది.

## కాబూల్ ఆస్పత్రిపై దాడి
# పిరికిపంద చర్య

**అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి**
**పాక్ తీరును తీవ్రంగా తప్పుపట్టిన భారత్**

అఫ్గానిస్థాన్‌లోని కాబుల్ ఆసుపత్రిపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద, అమానుష చర్య అంటూ మండిపడింది. రంజాన్ వేళ ఇలాంటి దాడులకు పాల్పడటం దారుణమని విచారం వ్యక్తంచేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రకటనను విడుదల చేసింది. పాక్ ది అత్యంత పిరికిపంద, అమానవీయ చర్య. ఈ దారుణమైన మారణహోమాన్ని ఒక సైనిక ఆపరేషన్‌గా కప్పిపుచ్చుకునేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోంది. ఇది అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి. ఈ హేయమైన, నిర్లక్ష్యపూరిత చర్య ప్రాంతీయ శాంతి భద్రతలకు ప్రత్యక్ష ముప్పు. సరిహద్దుల ఆవల ఇలాంటి తీవ్రమైన హింసాత్మక చర్యలతో.. తమ అంతర్గత వైఫల్యాలను పాక్ ఇతరులపై నెట్టాలని చూస్తోంది. పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడికి పాల్పడటం మరింత దారుణం. ఈ నేరపూరిత చర్యకు పాల్పడిన వారిని అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలి. పాకిస్థాన్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న దాడులను తక్షణమే అడ్డుకోవాలని భారత విదేశాంగ శాఖ తమ ప్రకటనలో పేర్కొంది. అఫ గానిస్థాన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ విపత్కర సమంలో ఆ దేశ ప్రజలకు అండగా ఉంటామని హావి ఇచ్చింది. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. మాదక ద్రవ్యాలకు బానిసైన వారికి చికిత్స అందిస్తున్న కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై సోమవారం రాత్రి పాక్ వైమానిక దాడులు చేపట్టింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 400 మంది మరణించినట్లు అఫ్గానిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. దాడి కారణంగా భవనం పూర్తిగా ధ్వంసమైంది.



# సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ పోయింది



**సిఎం సంతకానికే దిక్కలేకపోతే ఎలా**
**తెలంగాణ అసెంబ్లీలో**
**గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ విసుర్లు**

హైదరాబాద్ :
తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం నడిచింది. చర్చలో కెటిఆర్ మాట్లాడుతుండగా పలు సందర్భాల్లో మంత్రులు ఆయన ప్రసంగానికి అడ్డుపడ్డారు. ఈ క్రమంలో నేనే రాజు.. నేనే మంత్రి' అని మిడిసిపడ్డ వారు సంపద మూటగట్టుకు పోలేరని బీఆరఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల హామీ దస్త్రంపై సీఎం సంతకం చేశారని 2023 నాటి గవర్నర్ ప్రసంగంలో ఉంది. ఏళ్లు గడిచినా సీఎం సంకల్పం, చిత్తశుద్ధి ఏమైంది?తొలి క్యాబినెట్‌లోనే ఆరు హామీలకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. బహిరంగ వేదికపై సీఎం సంతకం చేసిన దస్త్రం ఏమైందన్నారు. సీఎం ఫైల్‌కే దిక్కు లేకపోతే కాంగ్రెస్ మాటలు ఎవరు నమ్ముతారని, మాయమైన దస్త్రం కోసం సిట్ ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు.కాంగ్రెస్ నేతలు దిల్లీ వెళ్లి నిధులు తెస్తారనుకుంటే.. నిధులు ఇచ్చి వస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గాదులు, ఉషస్సులు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. ప్రజల జీవితాల్లో వెలుగులేవని బీఆరఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం డిజాస్టర్ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు.. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎగనామాలు.. పంగనామాలు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల కోసం కోటి 25 లక్షల మంది చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయని కేటీఆర్ ప్రశ్నించారు. గ్యారంటీ కార్డులు బాకీ కార్డులుగా మారి వెక్కిరిస్తున్నాయని అన్నారు. ఇండియా క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ గెలిచింది.. అదే 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చారాణా పని చేసి.. బారాణ చేసినట్లుగా చెప్పుకుంటుందని అన్నారు. నేనే రాజు.. నేనే మంత్రి అని మిడిసి పడితే మూటకట్టుకుని పోతారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి సంతకం చేసిన ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీలో ముంచుతున్న ఇండ్లకు జీరో వాల్యూ కాదు.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేసిన తొలి సంతకానికి జీరో వాల్యూ అని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డులకు, డిక్లరేషన్లకు ప్రజల్లో జీర వాల్యూ అని అన్నారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే కర్ణుడిని అని చెప్పుకంటున్నాడని.. ఆయన ఎన్నికల ముందు దానకర్ణ.. ఇప్పుడు కుంభకర్ణ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ల కోసం ఢిల్లీ నుంచి విమానాలు వేసుకుని వచ్చారని.. కానీ వాటిని అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ఇక తెలంగాణ ప్రజల సొమ్మును పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రచారం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. పాలకులు ప్రజలకు ఇచ్చిన మాటను నెలబెట్టుకోవాలని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. కానీ గవర్నర్ ప్రసంగానికి విలువ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నరేండ్లలో రెండున్నర లక్షలు అందుకున్న కుటుంబాన్ని చూపించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమైందని అడిగారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైందని నిలదీశారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని మండిపడ్డారు. గ్యారంటీలు, హామీల అమలు విషయంలో ఎందుకింత నిర్లక్ష్యమని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇవ్వలేదని నిండు సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పలేదా అని అడిగారు. పదే పదే అబద్ధాలు వల్లె వేస్తే లాభం ఎవరికి అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరనింద ఆత్మస్తుతి మానుకోవాలని హితవుపలికారు. మోసాల కాలంలో నిజాలు చెప్పడమే అతి పెద్ద విప్లవం కాదా అని వ్యాఖ్యానించారు. ఇకపోతే 2023లో ఐటీ ఉద్యోగుల సంఖ్య 9.46లక్షలు. తాజాగా గవర్నర్ ప్రసంగంలో ఆ సంఖ్య 9.39లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 7వేల ఉద్యోగాలు తగ్గాయనేది వాస్తవమా? కాదా?ఉద్యోగాలు ఎందుకు తగ్గాయి? బీఆరఎస్ హయాంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తక్కువగా వచ్చినా రాష్ట్రాన్ని దీటుగా నిలబెట్టాం. మనది కేంద్రంపై ఆధారపడే రాష్ట్రం కాదని కేటీఆర్ అన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మహిళా సంఘాలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. 'రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు జీవో చూపించండి. ఇక్కడే రాజీనామా చేసి నేను వెళ్లిపోతాను' అంటూ సవాల్ విసిరారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించవద్దంటూ డిప్యూటీ సీఎంకు సూచించారు. భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు అబద్ధమని.. రాష్ట్రంలోని మహిళలంతా చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నది తప్పు మాట అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలని సినిమా చూపించిందే కాంగ్రెస్ అని.. సోనియా గాంధీని బలిదేవత అని తాము అనలేదని కేటీఆర్ స్పష్టం చేశారు.



# అల్ట్రా ప్రాసెస్ ఫుడ్ వల్ల అనర్థాలు

**అతిగా ప్రాసెస్ చేసిన ఆహారపదారాలు పిల్లల్లో మానసిక రుగ్మతలకు కారణం అవుతున్నాయి. తాజాగా, కెనడాలోని టొరంటో విశ్వ విద్యాలయానికి చెందిన పరిశోధకులు.. అల్ట్రా ప్రాసెస్ ఫుడ్ వల్ల కలిగే అనరాలపై ఓ పరిశోధన నిర్వహించారు.**

అతిగా ప్రాసెస్ చేసిన ఆహారపదార్థాలు పిల్లల్లో మానసిక రుగ్మతలకు కారణం అవుతున్నాయి. తాజాగా, కెనడాలోని టొరంటో విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు.. అల్ట్రా ప్రాసెస్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలపై ఓ పరిశోధన నిర్వహించారు. ఇందులో భాగంగా 2,000 కంటే ఎక్కువ మంది పిల్లలను పరిశీలించారు. వారి ఆహారపు అలవాట్లు, అనారోగ్య సమస్యలను క్షుణ్నంగా విశ్లేషించారు. అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ ఎక్కువగా తీసుకునే ఐదేళ్లలోపు చిన్నారుల్లో ఆందోళన, భయం, దూకుడు లాంటివి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఈ అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్‌లో చక్కెర, ఉప్పు, అనారోగ్యకరమైన కొవ్వులు ఎక్కువగా, మెదడు ఎదుగుదలకు అవసరమైన ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు తక్కువగా ఉంటాయి. వీటి తయారీలో ఉపయోగించే కృత్రిమ రంగులు, ప్రిజర్వేటివ్స్, ఫ్లేవర్లు.. పిల్లల నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయట. వీటిలోని అధిక చక్కెర వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అకస్మాత్తుగా పెరగడం, తగడం వల్ల.. పిల్లల్లో చిరాకు, ఏకాగ్రత లోపిస్తుంది. వీటిలో వాడే కృత్రిమ రంగులు కూడా ఏడీహెచ్‌డీ వంటి హైపర్ ఆక్టివిటీ లక్షణాలను ప్రేరేపిస్తాయి. కాబట్టి, పిల్లల మెదడు అభివృద్ధి చెందే దశలో అతిగా ప్రాసెస్ చేసిన ఆహారపదార్థాలు తీసుకోవడం ఏమాత్రం మంచిదికాదని పరిశోధకులు ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు.

# గుండె ఆరోగ్యానికి.. పిస్తా పప్పు



**రోజూ గుప్పెడు పిస్తా పప్పును స్నాక్స్‌గా తింటే ఎన్నో ఉపయోగాలు చాలా మంది ఇష్టంగా తినే ఆరోగ్యకరమైన గింజల్లో పిస్తా పప్పు ఒకటి. వీటిలో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి ముఖ్యమైన పోషకాలు అనేకం ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో, ఎక్కువ సమయం ఆకలి కాకుండా చేయడంలో పిస్తా పప్పు ఎంతో సహాయపడుతుంది.**

చాలా మంది ఇష్టంగా తినే ఆరోగ్యకరమైన గింజల్లో పిస్తా పప్పు ఒకటి. వీటిలో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి ముఖ్యమైన పోషకాలు అనేకం ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో, ఎక్కువ సమయం ఆకలి కాకుండా చేయడంలో పిస్తా పప్పు ఎంతో సహాయపడుతుంది. రాత్రి సమయంలో స్నాక్స్‌గా తినడానికి పిస్తా పప్పు చాలా చక్కగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పిస్తా పప్పు తృప్తి కలిగించే ఆహారమని వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని అయితే వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది కనుక వీటిని మితంగా తీసుకోవాలని నిపుణులు తెలియజేస్తున్నారు. అలాగే పిస్తా పప్పును తీసుకోవడం వల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**గుండె ఆరోగ్యానికి..**

పిస్తా మొక్క ఆధారిత ప్రోటీన్ కు మంచి మూలం. సుమారు 28 గ్రాముల పిస్తా పప్పులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. శాకాహారులకు పిస్తా ప్రోటీన్ కు మంచి మూలమని చెప్పవచ్చు. అలాగే వీటిలో శరీరానికి అవసరమయ్యే తొమ్మిది రకాల అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. వీటిలో మెగ్నీషియం కూడా మంచి పరిమాణంలో ఉంటుంది. గుండె స్పందనను నియంత్రించడంలో, కండరాలకు విశ్రాంతి ఇవ్వడంలో, నరాల పనితీరును మెరుగుపరచడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. అలాగే నిద్రించే ముందు వీటిని తీసుకోవడం వల్ల వీటిలో ఉండే మెగ్నీషియం కారణంగా మంచి నిద్రను సొంతం చేసుకోవచ్చు. అదే విధంగా పిస్తాను తీసుకోవడం వల్ల కండరాల నొప్పులు కూడా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. పిస్తాలను స్కిన్నీ నట్స్ అని కూడా పిలుస్తారు. ఎందుకనగా ఇతర గింజలతో పోలిస్తే వీటిలో తక్కువ క్యాలరీలు ఉంటాయి. వాల్‌నట్స్, మకాడామియా వంటి నట్స్ తో పోలిస్తే అదే క్యాలరీలతో వీటిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవచ్చు.

**బరువు తగ్గేందుకు..**

పిస్తాలో ఉండే ఫైబర్ వల్ల ఎక్కువ సమయం ఆకలి అవ్వకుండా ఉంటుంది. దీంతో బరువు కూడా తగ్గవచ్చు. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో కూడా ఇవి సహాయపడతాయి. పిస్తాలో ల్యూటిన్, జియాక్సాంతిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి వయసు పెరగడం వల్ల వచ్చే కంటి సమస్యల నుండి రక్షించడంలో దోహదపడతాయి. పిస్తాను తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరిగి రక్తహీనత తగ్గుతుంది. వీటిలో జింక్, విటమిన్ ఇ వంటి పోషకాలు ఉంటాయి. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇవి సహాయపడతాయి. చర్మ సంరక్షణలో కూడా పిస్తా దోహదపడుతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి.

**ఎంత మోతాదులో తినాలంటే..**

ఇలా అనేక రకాలుగా పిస్తా పప్పు ఆరోగ్యానికి మేలు చేస్తుందని, రాత్రి సమయంలో స్నాక్స్ గా తినడానికి ఇవి ఎంతో చక్కగా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు. అయితే వీటిని రోజుకు 10 నుండి 12 పప్పుల మోతాదులో మాత్రమే తీసుకోవాలి. వీటిని అతిగా తీసుకోవడం వల్ల బరువు పెరగడం, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే ఉప్పు లేని పిస్తా పప్పులను తీసుకోవడం మంచిది. ఉప్పు ఉన్న పిస్తా పప్పు రక్తపోటు ఉన్న వారికి అంత మంచిది కాదు. అలాగే వీటిలో ఆక్సలైట్స్ ఉంటాయి కనుక మూత్రపిండాల్లో రాళ్లు ఉన్న వారు వీటిని మితంగా తీసుకోవడం మంచిది. పిస్తా పప్పును రోజు వారి ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని అనేక పోషకాలు అందుతాయని వీటిని క్రమం తప్పకుండా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆహారాలు

నేటి తరుణంలో గుండె జబ్బుల బారిన పడే వారి సంఖ్య రోజురోజుకూ ఎక్కువవుతుందని చెప్పవచ్చు. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, ధూమపానం, మద్యపానం, జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వంటి వివిధ కారణాల వల్ల గుండె జబ్బుల బారిన పడే వారు ఎక్కువవుతున్నారు. దీంతో గుండెపోటు, స్ట్రోక్ వంటి సమస్యల బారిన పడడంతో పాటు ప్రాణాలను కూడా కోల్పోయే పరిస్థితి నెలకొంది. కనుక గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో చాలా మంది తీసుకునే ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుంది. సరైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు గుండె జబ్బులు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుంది. సాల్మన్, మాకేరెల్, సార్డిన్ వంటి చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మంటను తగ్గించి ట్రైగ్లిజరాయిడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే ఆరోగ్యకరమైన గుండె లయకు కూడా ఇవి తోడ్పడతాయి. ఓట్స్ కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో కరిగే ఫైబర్ ఉంటుంది. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. పాలకూర, కాలే వంటి వాటితో పాటు ఇతర ఆకుకూరలను తీసుకోవడం వల్ల గుండె పనితీరు మెరుగుపడుతుంది. వీటిలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్త పోటును తగ్గించి ధమనుల ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి. అదే విధంగా బాదం, వాల్‌నట్స్, అవిసె గింజలు, చియా విత్తనాలు వంటి వాటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. వీటిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు వాపును తగ్గించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో తోడ్పడతాయి. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, రాస్ప్‌బెర్రీ వంటి వాటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.

# కొత్త సుంకాల విధానం ఖరారైన తర్వాతే అమెరికా- భారత్ వాణిజ్య ఒప్పందం

## భారత్- అమెరికా మధ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాం: వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్

అమెరికా– భారత్ మధ్య కొత్త సుంకాల విధానం ఖరారైన తర్వాతే ఇరు దేశాల ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై అధికారికంగా సంతకాలు జరుగుతాయని ప్రభుత్వం సోమవారం వెల్లడించింది. ప్రస్తుతం భారత్– అమెరికా మధ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నామని వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ వివరించారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఇతర దేశాలతో ఒప్పందాలను కుదుర్చుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం గ్లోబల్ టారిఫ్ ఆర్కిటెక్చర్‌పై అమెరికా పని చేస్తోందని రాజేశ్ అగర్వాల్ తెలిపారు. ట్రేడ్ డీల్ సిద్ధంగా ఉందని, ఈ విషయంలో ఇరుదేశాల మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు.

**'అనిశ్చితుల నేపథ్యంలో భారత ఎగుమతి పనితీరు స్థిరంగా ఉంది'**

"మేము ప్రస్తుతం అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చిస్తున్నాం. కొత్త సుంకాల విధానం అమల్లోకి వచ్చిన తర్వాతే భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంపై అధికారికంగా సంతకాలు జరుగుతాయి" అని ఆయన చెప్పారు. తాజా వాణిజ్య డేటాను ప్రభుత్వం ప్రచురించిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. నెలవారీ తగ్గుదల ఉన్నప్పటికీ, ప్రపంచ అనిశ్చితుల నేపథ్యంలో భారత ఎగుమతి పనితీరు స్థిరంగా ఉందని వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ అన్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం నేపథ్యంలో సరకు అంతరాయాల కారణంతో మార్చిలో షిప్‌మెంట్‌లు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫిబ్రవరిలో



దిగుమతులు 24.11 శాతం పెరిగి 63.71 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. గతేడాది ఇదే కాలంలో 51.33 బిలియన్ డాలర్ల దిగమతులు నమోదయ్యాయి. ఫలితంగా ఫిబ్రవరిలో వాణిజ్య లోటు 27.1 బిలియన్ డాలర్లకు పెరిగింది. 2025 ఫిబ్రవరి 13న నుంచి భారత్, అమెరికా మధ్య పలు దశల్లో ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు జరిగాయి. భారత్, అమెరికా పరస్పర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇరు దేశాలు గత నెలలో తొలిదశ వాణిజ్య ఒప్పందానికి సంబంధించి ఫ్రేమ్‌వర్క్‌నకు ఇరు దేశాలు ఆమోదం తెలిపాయి. దాని ప్రకారం భారత్‌పై విధించిన సుంకాలను 18 శాతానికి తగ్గించేందుకు అమెరికా అంగీకరించింది. ఇందులో భాగంగా ఈ నెలలో వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేయాల్సి ఉంది. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలను ఆ దేశ సుప్రీం కోర్టు కొట్టివేసింది. దీంతో ఆర్టికల్ 122 ప్రకారం అన్ని దేశాలపై అమెరికా 10 శాతం టారీఫ్‌లను విధించింది. గత నెల 24 నుంచి 150 రోజుల పాటు ఇవి అమల్లో ఉంటాయి. దీంతో టారిఫ్ అంశంపై సందిగ్ధత నెలకొంది.

ఏప్రిల్‌లో సంతకాలు జరిగే అవకాశం

మరోవైపు భారత్– అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్– భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య ఉన్న వ్యక్తిగత స్నేహం వల్లే ఈ డీల్ కుదిరిందని చెప్పారు. వచ్చే నెలలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. అలాగే ఇరుదేశాల మధ్య త్వరలోనే క్రిటికల్ మినరల్స్ అగ్రిమెంట్ కూడా కుదరనుందని అన్నారు.

**వాణిజ్య ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడం లేదని కేంద్రం స్పష్టం**

అంతకుముందు అమెరికాతో గత నెలలో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని భారత్ నిలిపివేయనుందని ప్రచారం సాగింది. అయితే, అమెరికా ట్రేడ్ డీల్ రద్దు చేసుకోనున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. పరస్పర ప్రయోజనాన్ని అందించే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై భారత్–అమెరికా చర్చలు కొనసాగుతున్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. గత నెలలో వాషింగ్టన్‌లో ఇరు దేశాలకు చెందిన ముఖ్య సంధానకర్తలు సమావేశం కావాల్సి ఉన్నా, టారిఫ్ రద్దు చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో వాయిదా పడింది.




## రెండో రోజూ లాభాల్లో మార్కెట్



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ లాభాల్లో ముగిశాయి. ఉదయం లాభనష్టాల మధ్య కదలాడిన సూచీలు.. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. హార్మూజ్ వద్ద నౌకల రాకపోకలు ప్రారంభమవుతాయన్న అంచనాలు, రూపాయి పతనానికి బ్రేక్ పడడం వంటి కారణాలు స్టాక్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి. ముఖ్యంగా మెటల్, ఆటో రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. సెన్సెక్స్ ఉదయం 75,826.68 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,502.85) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 75,324.73 – 76,304.26 మధ్య కదలాడింది. చివరికి 567.99 పాయింట్ల లాభంతో 76,070.84 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 172.35 పాయింట్ల లాభంతో 23,581.15 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 92.38గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బీఈఎల్, ఎల్అండ్‌టీ స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, ఐటీసీ, టీసీఎస్, అదానీ పోర్ట్స్ స్టాక్స్ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 103 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 5006 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## భారత మార్కెట్లోకి 'రెనాల్ట్ డస్టర్' రీ-ఎంట్రీ

భారత ఆటోమొబైల్ రంగంలో ఒకప్పుడు సంచలనం సృష్టించిన 'రెనాల్ట్ డస్టర్' సరికొత్త హంగులతో మళ్లీ మార్కెట్లోకి అడుగుపెట్టింది. మూడో తరం డస్టర్ ఎస్‌యూవీని రెనాల్ట్ ఇండియా ఇవాళ అధికారికంగా విడుదల చేసింది. అత్యాధునిక డిజైన్, పవర్‌ఫుల్ ఇంజిన్ ఆప్షన్లతో వచ్చిన ఈ కారు, మిడ్–సైజ్ ఎస్‌యూవీ విభాగంలో క్రెటా, సెల్టోస్ వంటి కార్లకు గట్టి పోటీనివ్వనుంది. అయితే, ఈ ఎక్స్‌యూవీ ప్రారంభ ధర రూ.10.49 లక్షలుగా నిర్ణయించారు. ముందుగా బుక్ చేసుకున్న వారికి మార్చి 31 వరకు రూ.10.29 లక్షలకే లభించనుంది. ఫీచర్లు, ఇంజిన్ ఆప్షన్ల ఆధారంగా రూ.18.49 లక్షల వరకు మోడల్స్ అందుబాటులో ఉన్నాయి. వై–షేప్డ్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, 18–ఇంచ్ బ్లాక్ అల్లాయ్ వీల్స్, 212 మి.మీ గ్రౌండ్ క్లియరెన్స్‌తో రగ్గడ్ లుక్‌తో రెనాల్ట్ డస్టర్ ఎక్స్‌యూవీ కనిపిస్తోంది. ఇక ఇంటీరియర్ విషయానికి వస్తే.. 10.1–ఇంచ్ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ (గూగుల్ బిల్ట్–ఇన్), 10.25–ఇంచ్ డిజిటల్ డ్రైవర్ డిస్ప్లే, పనోరమిక్ సన్‌రూఫ్, మరియు వెంటిలేటెడ్ సీట్లు ఉన్నాయి.



అదేవిధంగా సెక్యూరిటీ పరంగా 6 ఎయిర్‌బ్యాగ్‌లు, 360–డిగ్రీ కెమెరా, లెవల్–2 అడాస్ వంటి 17 అత్యాధునిక సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. 1.0 లీటర్ టర్బో పెట్రోల్, 1.3 లీటర్ టర్బో పెట్రోల్, 1.8 లీటర్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఇంజిన్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. భారత్‌లో టర్బో పెట్రోల్ వేరియంట్ల డెలివరీలు ఏప్రిల్ 2026 నుంచి ప్రారంభం కానున్నాయి. స్ట్రాంగ్ హైబ్రిడ్ వేరియంట్ ఈ ఏడాది దీపావళి నాటికి అందుబాటులోకి రానుంది.

## మారుతీ సుజుకీకి ఐటీ నోటీసులు

దేశీయ దిగ్గజ ఆటోమొబైల్ సంస్థ మారుతీ సుజుకీ ఇండియా లిమిటెడ్ కు ఆదాయపు పన్ను శాఖ నుంచి భారీ నోటీసులు అందాయి. 2022–23 మదింపు సంవత్సరానికి సంబంధించి సుమారు రూ.5,786 కోట్ల మేర పన్ను చెల్లించాలని కోరుతూ ఐటీ శాఖ 'డ్రాఫ్ట్ అసెస్‌మెంట్ ఆర్డర్'ను జారీ చేసింది. ఈ మేరకు కంపెనీ మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం అందించింది. ఐటీ శాఖ పంపిన ఈ నోటీసులపై తాము డిస్ప్యూట్ రిజల్యూషన్ ప్యానెల్ ముందు అభ్యంతరాలను దాఖలు చేయనున్నట్లు మారుతీ సుజుకీ వెల్లడించింది. కంపెనీ వెల్లడించిన ఆదాయానికి ఐటీ శాఖ లెక్కలకు మధ్య ఉన్న వ్యత్యాసాల కారణంగా ఈ అదనపు పన్ను డిమాండ్ వచ్చినట్లు తెలుస్తోంది. అయితే, ఈ నోటీసుల వల్ల కంపెనీ ప్రస్తుత ఆర్థిక స్థితిగతులపై లేదా కార్యకలాపాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండబోదని యాజమాన్యం స్పష్టం చేసింది.

# ఈపీఎఫ్ కనీస పెన్షన్ పెంపు..

## పార్లమెంటు కమిటీ కీలక సిఫార్సులు



ఈపీఎఫ్ చందాదారులు రిటైర్మెంట్ తర్వాత పొందే పెన్షన్‌కు సంబంధించి పార్లమెంటరీ ప్యానెల్ కేంద్రానికి కీలక ప్రతిపాదనలు చేసింది. ఎంప్లాయీ పెన్షన్ స్కీమ్, 1995 కింద.. ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.1000 కనీస పెన్షన్ మొత్తాన్ని పెంచాలని కమిటీ సూచించింది. ఆ మొత్తం వాస్తవికంగా, గౌరవప్రదంగా ఉండాలని అభిప్రాయపడింది. ఈ మేరకు లేబర్, టెక్స్‌టైల్స్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఏర్పాటైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తన 15వ నివేదికలో పలు అంశాలను ప్రస్తావించింది. ఈపీఎస్ కనీస పెన్షన్ పెంచాలని పెన్షనర్లు ఏళ్లుగా డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుత పరిస్థితుల్లో ఇప్పుడు అందుతున్న మొత్తం ఏమాత్రం సరిపోవడం లేదని, దాన్ని రూ.7,500కు పెంచాలని వారు కోరుతున్నారు. ఇదే డిమాండ్ ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మూడు రోజుల పాటు ధర్నా నిర్వహించారు. ఈ నేపథ్యంలో పార్లమెంటరీ స్థాయీ సంఘం స్పందించింది.

కనీస పెన్షన్‌పై ఇప్పటికే పెన్షనర్ల నుంచి పలు విజ్ఞాపనలు వచ్చినట్లు పేర్కొంది. ద్రవ్యోల్బణం, ఆరోగ్య సంరక్షణ ఖర్చులు, జీవన వ్యయాలు పెరిగిన నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న కనీస మొత్తం ఏమాత్రం సరిపోదని కమిటీ అభిప్రాయపడింది. కాబట్టి ఎంప్లాయీ పెన్షన్ స్కీమ్, 1995ని పునఃసమీక్షించి పెన్షన్ మొత్తాన్ని పెంచాలని ప్రతిపాదించింది. ఇందుకోసం కేటాయింపులు చేయాలని సూచించింది.

# డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్ చెకింగ్ కీలకం

**కలెక్టర్ ప్రావీణ్య**

**వార్తలాప్ వర్క్ షాప్‌తో జర్నలిస్టులకు ఆధునిక సాంకేతికతపై అవగాహన**

**వివిధ టూల్స్ ద్వారా వృత్తి నైపుణ్యత మెరుగు**

**పిఐబి అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్**





**సంగారెడ్డి బ్యూరో, మార్చి 17 (నినాదం):** ప్రస్తుత డిజిటల్ యుగంలో తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో ఫ్యాక్ట్ చెకింగ్‌కు అత్యంత ప్రాధాన్యం పెరిగిందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. కృత్రిమ మేధస్సు ద్వారా తయారవుతున్న కంటెంట్, తప్పుదారి పట్టించే చిత్రాలు, తప్పుడు సమాచారాన్ని గుర్తించి నిజమైన వార్తలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ఆమె అన్నారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో "వార్తలాప్ (వా=వాూవాూ)" పేరుతో జర్నలిస్టులకు ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగ ఆధారిత హింస, మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, జర్నలిజంలో కృత్రిమ మేధస్సు వినియోగం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సుమారు 130 మంది జర్నలిస్టులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్ చెకింగ్‌కు అత్యంత ప్రాధాన్యం పెరిగిందన్నారు. చిన్న తప్పుదారి పట్టించే సమాచారం కూడా సమాజంలో భయం, ఆర్థిక వ్యవస్థపై ప్రభావం మరియు ప్రజల నమ్మకంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని పేర్కొన్నారు. మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంలాంటిదని పేర్కొన్నారు. ప్రభుత్వ పాలసీలు, పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ఆమె అన్నారు. జర్నలిస్టులు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన వార్తలను అందించాలని సూచించారు. ఈ తరహా వర్క్‌షాప్‌లు జర్నలిస్టులు నూతన పరిజ్ఞానాన్ని తెలుసుకుని తమ వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖల అధికారిక సమాచారాన్ని ప్రజలకు ఖచ్చితంగా చేరవేయడంలో పీఐబీ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు విస్తరిస్తున్న ఈ కాలంలో తప్పుడు వార్తలను గుర్తించి ఖండించడంలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ముఖ్యమైన బాధ్యత నిర్వర్తిస్తున్నదని తెలిపారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ద్వారా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల గురించి ఆమె వివరించారు. లింగ సమానత్వం మరియు మహిళల సంక్షేమ పథకాలపై సీనియర్ జర్నలిస్టు సజయ కాకర్ల మాట్లాడుతూ, లింగ సమానత్వం కుటుంబం నుంచే ప్రారంభం కావాలని, పిల్లల్లో సరైన దృక్పథాన్ని తల్లిదండ్రులు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాలపై అవగాహన కల్పించడంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని చెప్పారు. జర్నలిజంలో ఏ ఐ వినియోగంపై సత్యప్రియ వివరించారు.

నోట్‌బుక్ కేఎల్ఎం, చాట్ జీపీటీ, గూగుల్ పిన్‌పాయింట్, ఎలెవన్ లాబ్స్, జెమినీ ఏ ఐ వంటి పలు ఏ ఐ సాధనాలను ఎలా ఉపయోగించాలో వివరించారు. అయితే ఏ ఐ వేదికలపై వ్యక్తిగత లేదా సున్నితమైన సమాచారాన్ని పంచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్క్‌షాప్ ముగింపులో జర్నలిస్టులతో ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు పిఐబి అదనపు డైరెక్టర్ జనరల్ సమాధానాలు ఇచ్చి, వారి సూచనలు మరియు అభిప్రాయాలను సంబంధిత మంత్రిత్వ శాఖలకు చేరవేస్తామని హామీ ఇచ్చారు.

## కిడ్నీ దానంతో వ్యక్తి జీవితాన్ని ఒక కుటుంబాన్ని కాపాడవచ్చు

**యశోద హాస్పిటల్ డాక్టర్ మురళి నాథ్ వుక్కడల**



**సంగారెడ్డి బ్యూరో, మార్చి 17 (నినాదం):** అవయవ దానం మరియు అధునాతన ట్రాన్స్ ప్లాంట్ కేర్ యొక్క జీవన రక్షక శక్తికి అద్భుతమైన ఉదాహరణగా యశోద హాస్పిటల్స్ నిలిచిందని డాక్టర్ మురళి నాథ్ ఉక్కడల అన్నారు. మంగళవారం సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్లో గల డాక్టర్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ మురళి నాథ్ మాట్లాడుతూ సంగారెడ్డికి చెందిన దిలీప్ జంపాల ఎండ్ స్టేజి రీజినల్ డిసీస్ తో బాధపడుతున్న వ్యక్తికి యశోద హాస్పిటల్ లో లైవ్ రిలేటెడ్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ విజయవంతంగా చేసినట్టు తెలిపారు . కిడ్నీ ఫెయిల్యూర్ రోగులు తరచుగా డయాలసిస్ పై జీవించడానికి ఆధారపడతారని, కానీ ట్రాన్స్ ప్లాంట్ మరింత శాశ్వతం పరిష్కారాన్ని అందిస్తుంది అన్నారు. ఈ శస్త్ర చికిత్సతో రోగులకు సాధారణ జీవితాన్ని తిరిగి రావడానికి అవకాశం ఇస్తుందని సూచించారు. దీని ద్వారా వేగవంతమైన రికవరీ మరియు ధీరకాలీక ఫలితాలు ఉంటాయన్నారు. అవయవదానం జీవితాలను కాపాడగలదని, అధునాతన కిడ్నీ డిసీస్ తో బాధపడుతున్న రోగుల కోసం కుటుంబాలు పరిగణించాలని ప్రోతెస్తున్నామన్నారు. అనంతరం రోగికి కిడ్నీ దానం చేసిన తల్లి పద్మ ( అంగన్వాడి టీచర్ ) మాట్లాడుతూ తాను కిడ్నీ దానం చేయడంతో తన కుమారునికి ఆరోగ్యం ఇవ్వడమే కాకుండా ఒక కుటుంబాన్ని కాపాడడం ధ్యేయంగా తీసుకున్నానన్నారు. అలాగే తాను ఒక కిడ్నీ దానం చేయడం ద్వారా తనకు ఉన్న ఒక కిడ్నీ తో నిత్య కృత్యాలలో చాలా చురుకుగా పాల్గొనడమే కాకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతున్నానని ఆమె తెలిపారు.

## రంజాన్ తోఫాలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్



**వికారాబాద్, మార్చి 17(నినాదం):** వికారాబాద్ జిల్లా కేంద్రంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో రంజాన్ తోఫాలను మంగళవారం వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డిలు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం లకు ఎంతో ప్రాధాన్యత నిస్తున్నారని అన్నారు. వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు గిఫ్ట్ లు ఇవ్వడం ఎంతో గొప్ప పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్. వైస్ చైర్మన్ పీలారం మల్లేష్. మాజీ మున్సిపల్ చైర్మన్ వి.సత్యనారాయణ. డీసీసీబి డైరెక్టర్ కిషన్ నాయక్. వార్డు కౌన్సిలర్లు పార్టీ కార్యకర్తలు. వికారాబాద్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు, మగపిల్లలను సమానంగా చూడాలి

**భేటీ జన్మోత్సవ కిట్లు మరియు ప్రశంసాపత్రాలు పంపిణీ**



**సంగారెడ్డి బ్యూరో, మార్చి 17 (నినాదం):** సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, మహిళా సాధికారత కేంద్రం సహకారంతో బేటీ జన్మోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పుట్టిన ఆడ శిశువులను గౌరవిస్తూ బేటీ జన్మోత్సవ కిట్లు మరియు ప్రశంసాపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డీడబ్ల్యూఓ మరియు డీఎంహెచ్ఓ మాట్లాడుతూ, ఆడపిల్లలు మరియు మగపిల్లలను సమానంగా చూడాల్సిన అవసరాన్ని వివరించారు. సమాజంలో ఆడపిల్లల పట్ల గౌరవం పెంపొందించాల్సిన అవసరాన్ని, బాలికల విద్య, ఆరోగ్యం మరియు భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. అలాగే పుట్టిన శిశు వులకు తల్లి పాల ప్రాముఖ్యతను వివరించి, మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లి పాలనే ఇవ్వాలని అవగాహన కల్పించారు. అదనంగా, అవసరమైన సందర్భాల్లో మహిళా సాధికారత కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బాలికల హక్కుల పరిరక్షణ, పోషణ మరియు విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ , డాక్టర్ నాగనిర్మల ,మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి , ఆసుపత్రి సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. అదే విధంగా పటాన్చెరువ్ ఏరియా ఆస్పత్రిలో ఈ కిట్స్ అందించడం జరిగింది.

## మహిళా సంఘాలకు భవనం నిర్మించాలి

**గుమ్మడిదల మహిళా సంఘాల వినతిపత్రం**

**చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌కు విజ్ఞప్తి**



**పటాన్చెరు, మార్చి 17 (నినాదం):** గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని మహిళా సంఘాల కార్యకలాపాల కోసం మహిళా భవనం నిర్మించాలని కోరుతూ మహిళా సంఘాల మహిళలు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. మహిళల సాధికారతకు, సంఘాల అభివృద్ధికి భవనం అత్యవసరమని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. గుమ్మడిదల పరిధిలో మొత్తం 164 మహిళా సంఘాలు ఉన్నాయని, వాటిలో సుమారు 1640 మంది మహిళలు సభ్యులుగా కొనసాగుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం సంఘాలకు స్వంత భవనం లేకపోవడంతో సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు, మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలంటే ప్రత్యేక భవనం అవసరమని పేర్కొన్నారు. భవనం ఏర్పాటు చేయడం ద్వారా సంఘాల కార్యకలాపాలు మరింత విస్తృతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని, మహిళలకు శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు సులభంగా అమలు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ వినతిని స్వీకరించి సమస్యను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళా సంఘాల అభివృద్ధికి మున్సిపాలిటీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కత్తుల రమేష్, అబిశెట్టి రాజశేఖర్, సురభి కుమార్ గౌడ్, నాయకులు తుపాకుల రాజు, హుస్సేన్, మహిళా సంఘాల మహిళలు బుచ్చమ్మ, బి. లక్ష్మి, అమృత, స్వప్న, నాజియా, పీ. లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు సుందరీకరణ పనులు త్వరలో ప్రారంభం

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**కాప్రా, మార్చి 17 (నినాదం) :** ఉప్పల్ నియోజకవర్గం నాచారం సర్కిల్ హెచ్ఎంటి నగర్ డివిజన్ హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో పనుల డిజైనింగ్ ప్రక్రియ పూర్తయింది. సుమారు రూ 30 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సుందరీకరణ పనులకు సంబంధించి చెరువును ఎలా అభివృద్ధి చేయాలనే అంశంపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిజైనింగ్ పనులను పర్యవేక్షిస్తున్న ఏజెన్సీ ప్రతినిధి యూసుఫ్ మరియు శ్రీనాథ్ తో కలిసి చెరువును పరిశీలించారు. చెరువులో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగి ఉండడం వల్ల నాచారం ప్రాంత ప్రజలు దోమల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని తక్షణమే చెరువులోని నీటిని ఖాళీ చేసి చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన ఏజెన్సీ బాధ్యులు చెరువులోని నీటిని తొలగించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గత 30-40 సంవత్సరాలుగా ఈ చెరువును ఏ ప్రజాప్రతినిధి పట్టించుకోలేదని, ప్రస్తుతం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో చెరువు అభివృద్ధికి రూ.30 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు యాదగిరి రెడ్డి, రామ్ కోటేశ్వరరావులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బారాసా రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్, విటల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్



**మల్కాజిగిరి, మార్చి 17(నినాదం):** మల్కాజిగిరి డివిజన్ శరికొండ నర్సింహా రెడ్డి గార్డెన్స్ దగ్గిర రైల్వే బ్రిడ్జి వద్ద, వర్షపు నీరు నిలవకుండా చెప్పట్టిన పనులను, రాజీవ్ గాంధీ నగర్, విష్ణుపురి లోని సీసీ రోడ్డు పనులను మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ వరద నీరు నిలవకుండా వేసే పైప్లైన్, మాన్ హోల్ లలో నాణ్యత పాటించాలని, సీసీ రోడ్డు పనులలో సైతం నాణ్యత పాటించాలని, బాలసరస్వతి నగర్ లోపలికి వరద నీరు పోకుండా తగిన చెర్యలు చెప్పటాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, రవి, జోగు వెంకటేష్, వెంకట్రావు, నాని, చారి, పుల్లారావు, నందు, తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారం సర్కిల్లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పర్యటన







**కుత్బుల్లాపూర్, మార్చి 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ఐఏఎస్ పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ సి.ఎం.సి, లాల్సాబ్‌గూడ మెయిన్ రోడ్ వద్ద జరుగుతున్న నిర్మాణ స్థలాన్ని పరిశీలించి, అది ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్నదా లేదా నిర్ణయించి, బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందా అని నిర్ధారించుకోవడానికి కమిషనర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించి (సి.ఎం.సి) తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె సంబంధిత శాఖల అధికారులైన నీటిపారుదల, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ శాఖలకు బంధం చెరువు వద్ద ఎఫ్ టి ఎల్ సరిహద్దులను గుర్తించాలని, ఆ స్థలం ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్నదా, బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందా అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధారించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. తదుపరి చర్యలకు ముందు అన్ని సంబంధిత పత్రాలను పూర్తిగా పరిశీలించాలని కూడా కమిషనర్ అధికారులకు సూచించారు.

అనంతరం కమిషనర్ సి.ఎం.సి శ్రీజన ఐఏఎస్ బంధం చెరువు ప్రాంతాన్ని సందర్శించి, చెత్త సేకరణ కేంద్రాల వద్ద శుభ్రతను మెరుగుపరచడానికి గ్రీన్ మ్యాట్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. స్థానిక నివాసితులు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, నిరంతర పర్యవేక్షణ వంటి చర్యలను చేపట్టాలని సూచించారు. ఈ పరిశీలన సమయంలో అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

## గీతంకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు అవార్డు

**స్థిరమైన మద్దతు, నిస్వార్థ నిబద్ధతకు గుర్తింపుగా అందజేసిన మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి**



**పటాన్చెరు, మార్చి 17 (నినాదం):** ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు చేపట్టిన కార్యక్రమాలకు హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అందిస్తున్న ఉదారమైన విరాళాలు, స్థిరమైన మద్దతుకు గుర్తింపుగా మంగళవారం ఒక జ్ఞాపికను, అవార్డును అందజేశారు. ఈ ప్రశంసా పత్రంలో గీతం యొక్క నిస్వార్థ నిబద్ధతను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, నిరుపేదల జీవితాలలో సానుకూల మార్పు తీసుకురావడంలో దాని ప్రయత్నాలు కీలక పాత్ర పోషించాయని, విస్తృత సమాజానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పురస్కారాన్ని ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి చేతుల మీదుగా గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మకు అందజేశారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత నాలుగేళ్లగా గీతంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను చురుకుగా నిర్వహిస్తున్నారు. రక్తదానం యొక్క ప్రాణరక్షక ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, విద్యార్థులలో కరుణ, సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తున్నారు. ప్రాణాలను కాపాడటంలో సహాయపడి, ఇతరులను కూడా ఇటువంటి గొప్ప కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించే విద్యార్థుల ఉదారతను, నిస్వార్థ సహకారాన్ని నిర్వాహకులు ప్రశంసించడంతో ఈ కార్యక్రమానికి విస్తృత ప్రశంసలు లభించాయి. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గీతం డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు తదితరులు ఈ అవార్డును అందుకోవడంపై హర్షాతిరేకాలు వ్యక్తపరిచారు. ఇటువంటి ప్రభావవంతమైన సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

## దుబ్బాక పట్టణంలో ఘనంగా సేవా కార్యక్రమం



**దుబ్బాక, మార్చి 17 (నినాదం):** నిరుపేదలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉందని 17వ వార్డు కౌన్సిలర్, బిస్మిల్లా బైతుల్ మాల్ ట్రస్ట్ అధ్యక్షుడు చాంద్‌మియా తెలిపారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం దుబ్బాకలో బిస్మిల్లా బైతుల్ మాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 70 మంది పేద ముస్లిం మహిళలకు 20 రకాల నిత్యావసర సరుకులతో కూడిన రంజాన్ తోఫా, చీరలు, రూ.500 నగదు అందజేశారు. అదేవిధంగా 10 మంది హిందువులకు ఉగాది కానుకలు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని చిన్నకోడూర్ తహసీల్దార్ సలీం మియాతో కలిసి చాంద్‌మియా నిర్వహించారు. ఈ సందర్భంగా చాంద్‌మియా మాట్లాడుతూ, మానవ సేవయే మాధవ సేవ అనే భావంతో పేదలకు సహాయం చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. సమాజంలో పేద, ధనిక అనే తేడాలు లేకుండా ప్రతి ఒక్కరూ దానగుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గత 25 సంవత్సరాలుగా ట్రస్ట్ ద్వారా పేద ముస్లిం మహిళలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తునికి సురేష్, దేవుని రాజు, ఐరేని అఖిల, గజ్వేల్ మాజీ కోప్షన్ షరీఫ్, నాయకులు బండి రాజు, సాయితేజ, ట్రస్ట్ సభ్యులు జమీర్, ఫౌజియా, వసీమ్ అక్రం, షబ్బీర్ అలీ పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట కొండపై వెలసిన దేవాలయాలపై ఆర్ఐ కలీం కక్ష సాధింపు చర్యలు

**చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్‌కు ఫిర్యాదు**



**కుత్బుల్లాపూర్, మార్చి 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయం రెవిన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ) కలీం కబ్జాదారులకు మద్దతుగా వ్యవహరిస్తూ, ధర్మంగా ఉన్న హిందూ దేవాలయాలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని స్థానిక బిజెపి నేతలు, ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ బిజెపి కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం కుత్బుల్లాపూర్ మండల డిప్యూటీ తహసిల్దార్ కు ఆర్ ఐ కలీంపై శాఖ పరిమళి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి, మేడ్చల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, గరిగె శేఖర్ ముదిరాజ్, సదానందం, బీజేపీ సురేష్ రెడ్డి, సిద్ధిరాం రెడ్డి, 126 డివిజన్ బీజేపీ వైస్ ప్రెసిడెంట్ గండి రాజు యాదవ్, ప్రమోద్ జీ, అరుణ్ జీ, సోను సింగ్, రాజేందర్ రెడ్డి, రమేష్ యాదవ్, శ్రీహరి గుప్తా, శ్రీకాంత్ యాదవ్, కుమార్ యాదవ్, పరశురాం టెంపుల్ సభ్యులు, సహస్ర కాత్య వీరాంజనేయ స్వామి టెంపుల్ సభ్యులు, హిందూ ధర్మ రక్షక బంధువు రమేష్ గుప్తా పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం



**అల్వాల్, మార్చి 17 (నినాదం):** ఓల్డ్ ఆల్వాల్ సూర్య నగర్ కాలనీలో రేణుక ఎల్లమ్మ కళ్యాణ ఉత్సవము కన్నుల పండుగగా జరుపుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొలగొని శ్రీనివాస్ గౌడ్ స్వగృహంలో పది సంవత్సరాల నుండి జరుపుకుంటున్న కళ్యాణ ఉత్సవం కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషుల మధ్య అట్టహాసంగా జరుపుకున్నారు అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు స్థానిక నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, మల్లికార్జున గౌడ్, స్వామి, సందీప్ రెడ్డి ,మధు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాజిపేట పాఠశాలకు ఆర్ఓ వాటర్‌ప్లాంట్ అందజేత



**దుబ్బాక, మార్చి 17 (నినాదం):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మద్దుల గాల్ రెడ్డి ప్రోత్సాహంతో, ఖాజీపూర్‌కు చెందిన మద్దుల రాజీవ్ రెడ్డి సహకారంతో ఆర్ ఓ వాటర్ ప్లాంట్‌ను అందజేశారు. వేసవి కాలంలో విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి ఈ ప్లాంట్ ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్మేట యేసురెడ్డి, దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, సి.ఆర్.పి. నవీన్, రాజేందర్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరికలు



**అల్వాల్, మార్చి 17 ( నినాదం):** బిజెపి సీనియర్ నాయకుడుకె. శ్రీనివాస్ వర్మ. మేడ్చల్ అర్బన్ సెక్రెటరీ మాణిక్య రెడ్డి, ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు నాయకత్వంలో ఆల్వాల్ 134 డివిజన్ మరియు ఉప్పల్ నియోజకవర్గం నుండి బిజెపి పార్టీలో చేరారు. మురళీ మోహన్ యాదవ్, రవీందర్ రావు, విద్యా సాగర్,ప్రదీప్, రాము, రమణ్,శ్రీనివాస్, చారి, పాట్రిక్ మరియు ఉప్పల్ నియోజకవర్గం నుండి బి. విజయ్ కుమార్ – 2018 సంవత్సరంలో ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్సిపి పార్టీ తరపున పోటీ చేసిన ఎమ్మెల్యేబి. అంబిక,అఖిల్ మేసల, వివేక్ ద్యావర్‌శెట్టి, బిజెపి కార్యకర్తలు సూర్య, సన్నీ, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# నీది ఏ పార్టీ చెప్పు?

## నా నిర్ణయం రాజ్యాంగబద్ధంగా ఉంటుంది మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల ప్రతినిధి మార్చి 17 (నినాదం )**

నాతో కలిసి పని చేసి చూడు తర్వాత ముచ్చట.. ముందు నువ్వు ఏ పార్టీలో ఉన్నావో చెప్పు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు మంగళవారం ఇందిరా భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేను పార్టీ వేయడానికి మూల కారణం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అని స్పష్టం చేశారు. నీకో సిద్ధాంతం లేదు, రాజ్యాంగంపై గౌరవం లేదు, చట్టసభలకు ఎమ్మెల్యేగా మనగలడం సోషనీయం అని విమర్శించారు. రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేసుకుంటూ పైగా కలిసి పనిచేస్తాననిఅనడం సిగ్గుచేటు అన్నారు.ఎమ్మెల్యే ఎవరైనా ప్రభుత్వంతో కలిసి పని చేస్తారని కల్సి పని చేయడం అంటే కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమా..

**నేను కూడా కేసీఆర్ తో కలిసి పనిచేసిన..**

ఈ ప్రాంత అభివృద్ధి కి కృషి చేసిన. అలాగని టిఆర్ఎస్ భవన్ లో సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేదని అన్నారు.సంజయ్ జోక్యం తో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయలేకపోయినా విచారం వ్యక్తం చేశారు.నువ్వు వచ్చి కాంగ్రెస్ లో చిచ్చుపెట్టకుంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు.2019 మినహా జగిత్యాల లో అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందన్నారు.1995 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోజగిత్యాల, మల్యాల, కోడిమాల గెలిచినమన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు మేరకు నాలుగు దశాబ్దాలుగా కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా.. స్థానికంగా మేము ఉద్యమాలు చేసినమన్నారు..వి



ద్యుత్ అదనపు బిల్లు ల పై ఉద్యమించినమన్నారు చీఫ్ లిక్కర్ రద్దు కు ఉద్యమించినమన్నారు.నీది ఏ పార్టీ యో నీకు తెలియదని ఎద్దేవా చేశారు.ముందు నీది ఏ పార్టీ తెలుసుకోఅన్నారు.పార్టీ వీడే పరిస్థితి ఎంత బాధాకరం..ఎంత వేదన ఉద్వేగానికి గురయ్యారు. చేసేది చేసుకుంటూ శ్రీరంగ నీతులు చెప్తున్నావు ఎమ్మెల్యే కు చురకలు వేశారు...ఎవరైనా రాజ్యాంగ బద్దంగా రాజ్యంగా నిబంధనలకు అనుగుణంగా పని చేయాలన్నారు. నీతిమాలిన రాజకీయాలకు ఎమ్మెల్యే సంజయ్ పెట్టింది పేరు అన్నారు. నిబంధనలు ఉల్లంఘించుకుంటూ మాకు నీతులు చెప్పటం ఏమిటి అని నిలదీశారు.ఎక్కడ ఉన్న అంకిత భావంతో పని చేసిన.. చేస్తామన్నారు. రైతులు రైతు కూలీలు, మహిళలు కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన..మన్నారు.

బలహీన వర్గాలకు కేటాయించిన చైర్పర్సన్ చట్టంలో లోపం సవరించకుండా.. ఉన్నత వర్గాలకు కేటాయించారన్నారు.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, సవరించి బలహీన వర్గాలకు కేటాయించిన ఇది నా అంకిత భావానికి నిదర్శనమన్నారు.యావర్ రోడ్డు పై అనుమతులకు భిన్నంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలు తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన.. ఇప్పటి వరకు స్పందన లేదన్నారు. పెట్రోల్ పంపు పేరిట ఆక్రమించుకున్న వారి పై కమిటి వేశారు..నివేదిక బహిర్గతం చేయాలి.. కూడా తొలగించలేదన్నారు.అక్రమ నిర్మాణాలు తొలగింపు అభివృద్ధిలో భాగం కాదాఅన్నారు.ఈ నిర్ణయమైన రాజ్యంగా బద్ధంగా ఉండాలి.. రాజ్యాంగాన్ని అతిక్రమించేలా ఉండదన్నారు. చట్ట సభకు ఎంపికైన సభ్యుడు..రాజ్యాంగానికి బద్ధుడై ఉండాలన్నారు.నేను కాంగ్రెస్ లో ఉన్న.. ఉండాలనే కోరుకుంటున్నఅన్నారు.కాంగ్రెస్ లోకి ఉడుములెక్క వచ్చిండన్నారు.రాష్ట్రానికి ఆదర్శంగా ఉన్న నియోజక వర్గం జగిత్యాల నియోజక వర్గమన్నారు.పార్టీ ఆదేశాల మేరకు కేసీఆర్ పై పోటీ చేసినమన్నారు.ఉమ్మడి ఆంధ్రా ప్రదేశ్ లో ఉప ఎన్నికల్లో ప్రతిపక్ష అభ్యర్థికి 74 శాతం వచ్చిన అభ్యర్థి ఎవరు లేరన్నారు.

**జగిత్యాల కాంగ్రెస్ పార్టీ ఐక్యతకు నిదర్శనం**

ప్రజలు అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించాలన్నారు.అభివృద్ధి రాజ్యాంగం కల్పించిన హక్కు హక్కులు సాధించుకోలేక పోతే నువ్వు ప్రజా ప్రతినిధిగా అనర్హుడివిఅన్నారు.నేను ఇప్పటికీ కాంగ్రెస్లోనే ఉన్నాఅన్నారు.పార్టీ వీడాలనే ఆలోచనకుసంజయ్ కుమార్ ప్రధాన పాత్రధారుడన్నారు.జగిత్యాల లో ఉత్పన్నమైన సమస్యకు పరిష్కారం కనపడటం లేదన్నారు. రాజకీయాల్లో ప్రధానమైన కోరుకునేది గౌరవం.. అబిమనాన్ని చంపుకొని ఉండటం సాధ్యమేనా.అన్నారు..ఎమ్మెల్యే సంజయ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా బాధ్యత ఉందన్నారు.పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కి దూరంగా పెట్టాలి.. ఇదే పరిష్కారం..అప్పుడే కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




## మాదకద్రవ్యాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

**డ్రగ్స్ రహిత కరీంనగర్ లక్ష్యంగా అధికారుల సమన్వయం**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

**కరీంనగర్, మార్చి 17(నినాదం )**

కరీంనగర్ జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా స్థాయి నార్కో సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు.పోలీసు, ఎక్సైజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖలు పరస్పర సహకారంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. అవగాహన క్లబ్బులు చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, యువత మరియు విద్యార్థుల్లో డ్రగ్స్పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల ప్రగతి ప్రణాళికలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, యాంటీ డ్రగ్ కమిటీలు సమర్థంగా పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యా సంస్థలు, ప్రజా రవాణా ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేసి డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నిషేధిత మాదకద్రవ్యాల వినియోగం లేదా సరఫరాపై కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డ్రగ్స్కు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు.గత రెండు నెలల్లో జిల్లాలో మూడు కేసులు నమోదు కాగా, ఆరుగురిని అరెస్టు చేసి 578 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డికి అభినందనలు

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆహ్వాన పత్రం అందజేత**

**కరీంనగర్, మార్చి 17(నినాదం)**

ఇటీవల రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మంగళవారం హైదరాబాద్లోని వారి నివాసంలో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 2న కరీంనగర్లో నిర్వహించనున్న తన కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.






## విద్యార్థులు భాషానైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ పి.సతీష్ కుమార్**

**జమ్మికుంట, మార్చి 17 (నినాదం)**

విద్యార్థులు చదువుతో పాటు భాషానైపుణ్యాలను పెంపొందించుకోవాలని కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో శాతవాహన విశ్వవిద్యాలయం ఇటీవల మంజూరు చేసిన రెండురోజుల "ఆంగ్ల ఉచ్చారణ చర్చాగోష్టి" కార్యక్రమాన్ని కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.రమేష్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా రిజిస్ట్రార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు భాషా నైపుణ్యాలను అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు అవసరం ఉన్నంత వరకే సెల్ ఫోన్ ను వాడాలని సూచించారు. సెల్ ఫోన్ తో విలువైన సమయాన్ని వృధా చేసుకో వద్దన్నారు. దేశ జనాభాలో అత్యధిక భాగం ఉన్న యువత దేశాభివృద్ధికి ముఖ్యమని యువత సృజనాత్మకంగా ఆలోచించాలన్నారు. నిజ జీవితంలో ఎదురయ్యే విభిన్న సమస్యలపై ఆలోచించి వాటికి వినూత్నమైన పరిష్కార మార్గాలను కనుగొనాలన్నారు. విద్యార్థులపై గురువుల ప్రభావం చాలా ఉంటుందన్నారు. ఆధునిక సమాజంలో జరుగుతున్న సాంకేతికాభివృద్ధికి అనుగుణంగా అధ్యాపకులు మారాలన్నారు. విశ్వవిద్యాలయంలో పరిశోధన పత్రాల రచనలపై సెమినార్ ను నిర్వహించనున్నామని, ఈ అవకాశాన్ని అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే హన్మకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ ఎ. శ్రీనాధ్ ఆంగ్ల ఉచ్చారణపై విద్యార్థులకు వివరించారు. ఆంగ్ల భాషపై విద్యార్థులు పట్టు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో – ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. ఓదెలు కుమార్, ప్రోగ్రాం కో–కో ఆర్డినేటర్ ఉమాకిరణ్, అకడమిక్ కో –ఆర్డినేటర్ డాక్టర్ కె. రాజేంద్రం, డాక్టర్ కె. మాధవి, వి. కిరణ్ కుమార్, ఎన్. మమత, డా. ఎన్. శ్రీనివాస్, డా. ఎంబాడి రవి, పి. శ్రీనివాస్ రెడ్డి, డా.పి.సుష్మ, డా.పి. రవి ప్రకాశ్ రావు, ఎ.రమేష్, ప్రశాంత్, సాయికుమార్, అనూష, అరుణ్ రాజ్, డా.పి.స్వప్న, దీనా, సీనియర్ అసిస్టెంట్ తిరుపతి, శ్రీకాంత్, రఘు, ప్రశాంతి, శ్రీలత, గౌరమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో భాగంగా శుభ్రత డ్రైవ్





**ధర్మపురి మార్చి 17 (నినాదం )**

పరిశుభ్రత అనేది ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్ ఐ మహేష్ అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ధర్మపురి పోలీస్ స్టేషన్లో మంగళవారం పోలీసులు స్వయంగా శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో, సబ్ ఇన్స్పెక్టర్ జి. మహేష్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది స్టేషన్ ప్రాంగణం, కార్యాలయ గదులు, పాత రికార్డులు, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. చెత్తను తొలగిస్తూ, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి పారవేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ఉత్సాహంగా పాల్గొని శుభ్రతపై తమ నిబద్ధతను చాటారు. ఈ సందర్భంగా సీఐ రామ నర్సింహారెడ్డి మాట్లాడుతూ. ఇంటి పరిసరాల నుంచి ప్రారంభమయ్యే శుభ్రతే గ్రామం, పట్టణం శుభ్రతకు పునాది అవుతుందని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, నిర్దిష్ట స్థలాల్లోనే వేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. స్వచ్ఛత పాటించడం ద్వారా అనేక రకాల వ్యాధులను నివారించవచ్చని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది అవసరమని వివరించారు. సబ్ ఇన్స్పెక్టర్ జి. మహేష్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రజల ఉద్యమంగా మారాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి రోజువారీ జీవితంలో చిన్న మార్పులు తీసుకురావడం ద్వారా పెద్ద మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. కాలనీలు, వీధులు, పబ్లిక్ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేస్తేనే స్వచ్ఛత లక్ష్యాలు సాధ్యమవుతాయని, అందరూ ఇందులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించిన భర్త

**ప్రాణాపాయంలో యువతి... నిందితుడు రిమాండ్కు**

**ధర్మపురి మార్చి 17 (నినాదం)**





ధర్మపురి పట్టణంలో అమానుష ఘటన వెలుగుచూసింది. భార్యపై కోపంతో భర్త పెట్రోల్ పోసి నిప్పంటించిన దారుణ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ధర్మపురి ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం... ధర్మపురికి చెందిన బడుగు నవీన్ (23) తుమ్మెనల గ్రామానికి చెందిన మసీదు రమ్య (22)ను నాలుగు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వివాహానంతరం కొంతకాలం గడవక ముందే దంపతుల మధ్య విభేదాలు మొదలయ్యాయి. చిన్న చిన్న విషయాలకే తరచూ గొడవలు జరుగుతూ వచ్చాయి. పెద్దల మధ్య చర్చలు జరిగినా పరిస్థితి మారలేదు. ఐదు నెలల క్రితం మరోసారి జరిగిన ఘర్షణ తర్వాత రమ్య తన తల్లి వద్దకు వెళ్లి ఉంటోంది. అప్పటి నుంచి భార్యపై ద్వేషం పెంచుకున్న నవీన్, పథకం ప్రకారం ఈ నెల 16న ఆమె వద్దకు చేరుకుని తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ను ఆమెపై పోసి నిప్పంటించాడు. రమ్య కేకలు వేయడంతో స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్లో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు సమాచారం. బాధితురాలి తల్లి రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, నిందితుడు నవీన్ను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్టు ధర్మపురి ఎస్ఐ మహేష్ తెలిపారు.

## పోలీస్ స్టేషన్లో స్వచ్ఛత నిర్వహణ

**బుగ్గారం, మార్చి17 (నినాదం)**

బుగ్గారం పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛత నిర్వహణ పై మంగళవారం పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ IPS ఆదేశానుసారం సబ్ ఇన్స్పెక్టర్ జి. సతీష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పాల్గొని, పోలీస్ స్టేషన్ మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్ర పరచారు. తదనంతరం సబ్ ఇన్స్పెక్టర్ జి సతీష్ మాట్లాడుతూ,పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే ప్రజలు కూడా స్వచ్ఛతపై అవగాహన కలిగి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.





## నేడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ ఎంపికలు

**రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రతిభావంతుల ఎంపిక**

**కరీంనగర్, మార్చి 17(నినాదం )**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి బాక్సింగ్ అండర్–17, అండర్–19 వయో విభాగాల ఎంపికలు మార్చి 18, న ఉదయం 8:30 గంటలకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించ బడనున్నాయి.ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మార్చి 22, 23, 24 తేదీల్లో హైదరాబాద్ షేక్పేట్లో జరిగే రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్లకు ఎంపిక చేస్తారు. పోటీలలో పాల్గొనదలచిన వారు 2008, 2009, 2010, 2011 సంవత్సరాల్లో జన్మించి ఉండాలి. పాల్గొనే క్రీడాకారులు తమ ఆధార్ కార్డు, మున్సిపల్ జనన తేదీ ధృవీకరణ పత్రం, రెండు ఫోటోలు తీసుకురావాలి. ప్రవేశ రుసుము రూ. 300. ఇతర వివరాల కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సంపత్ కుమార్ (మొబైల్: 9100668474) ను సంప్రదించవచ్చు.అని ఒక ప్రకటన లో తెలిపారు.



## కరీంనగర్లో హిందూ సమ్మేళనం కోసం కమిటీ ఏర్పాటు

**సంఘ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలో ఏర్పాట్లు వేగవంతం**

**కరీంనగర్, మార్చి 17(నినాదం )**

కరీంనగర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలో సంఘ శతాబ్ది ఉత్సవాల భాగంగా హిందూ సమ్మేళనం నిర్వహణకు కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి "శ్రీ యజ్ఞవరాహస్వామి హిందూ సమ్మేళన సమితి"గా నామకరణం చేశారు. పుర ప్రముఖుడు చందా సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో చొల్లేటి రమేష్ అధ్యక్షుడిగా, గాబుట్ల పవన్ కుమార్ కార్యదర్శిగా, గంద్ర సత్యనారాయణ కోశాధికారిగా ఎన్నికయ్యారు. మహిళా ప్రతినిధిగా బండపల్లి ఉదయను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా విభాగ్ సహ వ్యవస్థా ప్రముఖ్ దావులూరి మురళీధర్ హిందూ సమ్మేళనం ప్రాముఖ్యతను వివరించారు. చొల్లేటి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బస్తీ ప్రముఖ్ కూనాడి రాంరెడ్డి, మండల కార్యవాహ మాదాసు విక్రమ్, మండల వ్యవస్థాప్రముఖ్ తాడెం ఐలయ్య, శాఖ కార్యవాహ ఎం. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

**ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్లో టాపర్ స్థానాలు, ప్రతిభా వేతనాలు సాధించిన విద్యార్థులు**

**కరీంనగర్, మార్చి 17(నినాదం )**



ముంబైలో నిర్వహించిన ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్లో వికాస్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. రెండో తరగతి విద్యార్థిని వి. సంహిత రాష్ట్ర స్థాయిలో ఏడవ స్థానాన్ని సాధించి ప్రతిభా వేతనం అందుకుంది. ఎనిమిదో తరగతి విద్యార్థిని బి. రిషిక ఐదవ స్థానంలో నిలిచి ప్రతిభా వేతనం పొందింది.అదనంగా, ప్రతిభా పురస్కారాలు సాధించిన వారిలో ఐదో తరగతి నుంచి కే. సాన్విత, ఆరవ తరగతి నుంచి కే. హర్షవర్ధన్ గౌడ్, ఏడో తరగతి నుంచి ఓ. హరిని, ఎనిమిదో తరగతి నుంచి జె. సహస్ర ఉన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద శ్రీనివాస్, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## చెల్పూర్ లో జాతీయ జెండా గద్దె కూల్చివేత

**తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన ఆటో యూనియన్ నాయకులు**



**జమ్మికుంట, మార్చి 17 (నినాదం)**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ను ఎగిరేయాలనే గొప్ప ఉద్దేశంతో చెల్పూరు బస్టాండ్ పరిధిలో ఆటో యూనియన్ సభ్యులందరం కలిసి ప్రతిష్టాత్మకంగా నిర్మించుకున్న జాతీయ జెండా గద్దె ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు. కుల మతాలకి, రకరకాల రాజకీయ పార్టీలకి అతీతంగా అందరూ భారతీయులం అని తలెత్తుకుని సగర్వంగా చాటి చెప్పుకునే విధంగా స్వాతంత్ర దినోత్సవం రోజున గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొని జెండా పండుగ నిర్వహిస్తామని అలాంటి జెండా గద్దెను కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ తాహసిల్దార్, సీఐ ల కు ఫిర్యాదు చేసినట్లు ఆటో యూనియన్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. జెండా గద్దెను కూల్చేసిన వారు ఎంతటి వారైనా కచ్చితంగా కఠిన చర్యలు తీసుకొని జాతీయ జెండాను గౌరవించాలని వారు కోరారు.

## పట్టణ అభివృద్ధి సంక్షేమమే మా ఎజెండా..

**నాయిని చెరువును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్...**

**జమ్మికుంట, మార్చి 17 (నినాదం)**

జమ్మికుంట పట్టణ అభివృద్ధి సంక్షేమమే మా ఎజెండా అని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. ప్రజా పాలన పట్టణ ప్రగతి లో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు లో మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా 19వ వార్డులో ఉన్న సమస్యలను వార్డు ప్రజలు వారి దృష్టికి తీసుకు వెళ్ళగా త్వరలోనే వార్డు సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. పట్టణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను చేస్తామని వారికి తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలని మిషన్ భగీరథ వాటర్ ను వృధా కాని వ్వకుండా వాటికి మూతలు పెట్టుకొని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి నీటి బొట్టు విలువైనదని నీటిని పొదుపు చేస్తే భవిష్యత్తులో కొరత ఉండదని తెలిపారు.






**నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తా.**


జమ్మికుంట పట్టణ ప్రజల సంక్షేమం కోసం నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తానని పట్టణ ప్రజలు సాయంత్రం వేళ అహ్లాదకరమైన వాతావరణంలో గడిపే విధంగా ట్యాంక్ బండ్ లాగా నాయన చెరువును మార్చడానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపల్ అధికారులతో కలిసి నాయిని చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. తాను ఎన్నికల్లో గెలిస్తే చేస్తానన్న పనుల్లో నాయిని చెరువు అభివృద్ధి తోపాటు వంద పడకల ఆసుపత్రి మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని అప్పుడు ఇచ్చిన మాట కోసం ఇప్పటి నుండి ప్రయత్నం చేస్తానని ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. నాయిని చెరువు ప్రాంత ప్రజలు కూడా అభివృద్ధికి సహకరించాలని చెరువులు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వల్బాపూర్ పంచాయతీ కార్యదర్శిపై డి ఎల్ పి ఓ విచారణ..

**విచారణకు డుమ్మా కొట్టిన కార్యదర్శి?**

**జమ్మికుంట, మార్చి 17 (నినాదం)**

వీణవంక మండలంలోని వల్బాపూర్ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు. మంగళవారం రోజున డి ఎల్ పి ఓ శ్రీనివాస్ వల్బాపూర్ గ్రామం సందర్శించి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా పలువురిని విచారించి డీపీవో విచారణకు పూర్తి వివరాలు సేకరించడం జరిగింది. అనంతరం ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మండల సిబ్బంది తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



**విచారణకు డుమ్మా కొట్టిన కార్యదర్శి.?**

డిపిఓ విచారణకు వస్తున్నాడని తెలుసుకున్న < పంచాయతీ కార్యదర్శి విచారణకు హాజరు కాకుండా అనారోగ్య సమస్య ఉందని విచారణకు హాజరు కాకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. మంగళవారం విచారణకు రావలసిన పంచాయతీ కార్యదర్శి తనకు గుండె నొప్పిగా ఉందని అందుకే రాలేకపోతున్నానని సమాచారం అందించి ఫోన్ స్విచ్ ఆఫ్ పెట్టడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై గ్రామస్తులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తూ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి

**అవసరం ఉన్న ప్రతి వినియోగదారుడికి సిలిండర్లు అందేలా చర్యలు**

**కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 17 (నినాదం):** ప్రజలకు గ్యాస్ సిలిండర్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అవసరం ఉన్న ప్రతి వినియోగదారుడికి సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లాలో గ్యాస్ సిలిండర్ సరఫరా, పెండింగ్ కస్టమ్ మిల్లింగ్ రైస్ రికవరీ అంశాలపై పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సివిల్ సప్లై అధికారులకు కీలక సూచనలు చేశారు. జిల్లాలో గ్యాస్ కొరత ఏ విధంగానూ లేదని, ప్రజలకు గ్యాస్ సిలిండర్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి వినియోగదారుడికి సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా రైస్ మిల్లర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యం రికవరీని క్రమం తప్పకుండా చేపట్టాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సమయానుకూలంగా బియ్యం వసూలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల డిఎం, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.



జిల్లాలో డిజిటల్ హెల్త్‌కార్డుల అమలుకు..

# సమగ్ర యాక్షన్ ప్లాన్

**కలెక్టర్ ప్రావీణ్య**



**సంగారెడ్డి బ్యూరో, మార్చి 17 (నినాదం):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న డిజిటల్ హెల్త్‌కార్డుల నమోదు కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడానికి డిజిటల్ హెల్త్ కార్డుల నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, జిల్లా వైద్య అధికారులతో డిజిటల్ హెల్త్ కార్డు ప్రక్రియ సమర్థవంతంగా ఎలా అమలు చేయాలనే అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ.... ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన ఆరోగ్య సేవలు అందించడంలో డిజిటల్ హెల్త్ కార్డులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి హెల్త్ ఐడి నమోదు జరిగేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. నమోదు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగేందుకు తగిన సిబ్బంది నియామకం, సాంకేతిక లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం, ఓపీ కేంద్రాలను సిద్ధం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం.వసంతరావు, వైద్యాధికారులు డాక్టర్ శశాంక్, డాక్టర్ నాగ నిర్మల పాల్గొన్నారు.


## పరుశరాములుకు కార్మిక రత్న నేషనల్ అవార్డు ప్రదానం



**దుబ్బాక: మార్చి 17 (నినాదం):** ఆదివారం జరిగిన 18వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి, కార్మిక సంఘ నాయకుడు దుబ్బాక పరుశరాములుకు కార్మిక రత్న నేషనల్ అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డును అకాడమీ జాతీయ అధ్యక్షులు, జాతీయ ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అకాడమీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు సర్టిఫికెట్‌ను శాలువాతో సత్కరించి దుబ్బాక పరుశరాములను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దుబ్బాక పరుశరాములు అనేక సంవత్సరాలుగా ఆర్టీసీలో సేవలందిస్తూ కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. ఆయన నేషనల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడిగా పనిచేస్తూ కార్మిక సంఘాలతో అనేక ఉద్యమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అలాంటి సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు. సౌత్ ఇండియా రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి నుండి సుమారు 600 మంది ప్రతినిధులు ఈ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ అవార్డు తనపై బాధ్యతను పెంచిందని దుబ్బాక పరుశరాములు తెలిపారు. అలాగే తనను ఎంపిక చేసిన అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యులు కుంభాల రవీందర్, గుర్రాల శ్రీనివాస్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సుద్ద ముక్కపై కల్పన చావ్లా ప్రతిమ

**కోదాడ,మార్చి 17(నినాదం):** కోదాడకు చెందిన సూక్ష్మ కళాకారుడు వేగలం నరేష్ చారి తన ప్రతిభతో మరోసారి ఆకట్టుకున్నారు. మంగళవారం అంతరిక్ష యానం చేసిన మొదటి భారతీయ మహిళ కల్పనా చావ్లా జన్మదినం పురస్కరించుకొని అంగుళం సుద్దముక్కపై ఆమె ప్రతిమను చెక్కారు. ఆయన కళాత్మకతను స్థానికులు కొనియాడుతున్నారు.



## రైతులు మినీ కిట్లను, మినీ ట్రాక్టర్లను సద్వినియోగం

**• కలెక్టర్ చంద్రశేఖర్**

**నల్లగొండ ప్రతినిధి, మార్చి 17 (నినాదం):** ఉద్యాన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మినీ ట్రాక్టర్లు, కూరగాయల మినీ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. మంగళవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉద్యాన రైతులకు సమీకృత ఉద్యాన మిషన్ కింద 40 శాతం సబ్సిడీపై 3 మినీ ట్రాక్టర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాగా జిల్లాకు 30 మినీ ట్రాక్టర్లు రాగా మొదటి విడతన ముగ్గురికి వీటిని అందజేశారు. అంతేకాక 1250 మంది ఉద్యాన రైతులకు ఒక్కొక్కటి 550/- రూపాయల విలువ చేసే 5 రకాల కూరగాయలు, ఆకుకూరల మినీ కిట్లను రైతులకు అందజేయనున్నారు. కాగా జిల్లాలోని 8 డివిజన్లోని ఉద్యాన రైతులకు అందించనున్నారు. వేసవిలో ఈ కూరగాయలు,ఆకు కూరలు పండించేందుకు రైతులకు అందించనున్నారు. ఉద్యాన శాఖ డిడి సుభాషిణి,ఉద్యాన అధికారి ఆనంతరెడ్డి తదితరులు ఉన్నారు.



## తోకల రమేష్‌కు సేవారత్న జాతీయ అవార్డు

**అశ్వాపురం, మార్చి 17 (నినాదం):** అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామానికి చెందిన సారపాక ఐటీసీ పేపర్ మిల్ ఉద్యోగి, ప్రముఖ కోలాటం మాస్టర్ తోకల రమేష్‌కు "సేవారత్న జాతీయ అవార్డు" లభించింది. ఈ నెల 15న ఆదివారం సాయంత్రం తిరుపతిలోని జి.ఎస్.కె.ఆర్. భవన్‌లో నిర్వహించిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 18వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డు అందజేశారు. మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ 18వ జాతీయ స్థాయి సాహితీవేత్తల సదస్సు, అవార్డుల ప్రదానోత్సవాన్ని బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నల్లా రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. గత దశాబ్ద కాలంగా తోకల రమేష్ ప్రాచీన జానపద కోలాట ప్రదర్శనలు, ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విశేష కృషి చేస్తున్నారు. మహిళా సాధికారిత కోసం ఉచిత కోలాట శిక్షణ తరగతులు నిర్వహించడం, యువతలో గంజాయి, డ్రగ్స్ వినియోగం నివారణకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం, సమాజ హితం కోసం రచనలు చేయడం, మహిళలు మరియు బాలికలకు భరోసా కల్పించే కార్యక్రమాలు చేపట్టడం వంటి సేవలను గుర్తించి ఈ అవార్డు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. బహుజన సాహితీవేత్తలను గుర్తించి ప్రోత్సహించడం బహుజన సాహిత్య అకాడమీ లక్ష్యమని నల్లా రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. తోకల రమేష్‌కు అవార్డు లభించడం పట్ల గ్రామస్తులు, ఐటీసీ సారపాక పరిశ్రమ గుర్తింపు సంఘం అధ్యక్షుడు కనకమేడల హరి ప్రసాద్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు గోనె రామారావు, వివిధ సంఘాల నాయకులు, తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



## అక్రమ నిర్మాణాలపై కఠినచర్యలు తీసుకుంటాం

**ఉప కమిషనర్ చాముండేశ్వరి**

**నినాదం ఎఫెక్ట్**



**కూకట్‌పల్లి, మార్చి 17 (నినాదం) :** అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు. గత రెండు రోజులుగా నినాదం దినపత్రికలో అక్రమ నిర్మాణాలపై వస్తున్న కథనాలపై ఆమె స్పందించారు. ఈ మేరకు మంగళవారం నినాదం ప్రతినిధితో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని అన్ని అక్రమ నిర్మాణాలకు షోకాజ్ నోటీసులు అందిస్తామన్నారు. ఆ తరువాత స్పీకింగ్ నోటీసులు ఇచ్చి, వారిచ్చిన సమాధానం ఆధారంగా భవనాలపై చర్యలకు నోడల్ అధికారికి నివేదికలు ఇస్తామన్నారు. ఆయన ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. నోటీసులకు స్పందించని యెడల క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా వదిలేది లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించడం మంచిది కాదని, ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

NINADAM CINEMA

## చిరంజీవితో తప్పకుండా

# ఓ సినిమా చేస్తా

**ఉస్తాద్ ప్రమోషన్‌లో హరీష్‌శంకర్**



ఈ ఉగాదికి 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పవన్ కల్యాణ్ అభిమానుల్లో జోష్ నింపనున్నారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన తెరకెక్కించిన ఈ సినిమా 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు హరీశ్. తాజాగా ఆయన చిరంజీవి గురించి మట్లాడారు. ఈ ట్రైలర్ చూసి చిరంజీవి నాతో 20 నిమిషాలు మాట్లాడారు. డైలాగులు బాగున్నాయన్నారు. పవన్ చాలా అందంగా ఉన్నారని ఆనందంగా చెప్పారు. ఆ ఫోన్ పెట్టేశాక నాకు ఓ విషయం అర్థమైంది. చిరంజీవికి పవన్ కల్యాణ్ తమ్ముడు మాత్రమే కాదు.. కొడుకు కూడా అనిపించింది. ప్రతి షాట్ గురించి చెబుతూ ఆయన మురిసిపోయారు. నేను చిరంజీవిని చాలాసార్లు కలిశాను. ఆయనతో కొన్ని యాడ్ ఫిల్మ్‌లు తీశాను. ఆయనతో నా సినిమా ప్రాసెస్‌లో ఉంది. కచ్చితంగా మెగాస్టార్‌తో ఒక 'రౌడీ అల్లుడు', 'దొంగ మొగుడు', 'గ్యాంగ్ లీడర్' లాంటి సినిమా చేసి తీరతాను' అని హరీశ్ చెప్పారు. పవన్‌కల్యాణ్ గొప్ప వ్యక్తి. 16 ఏళ్ల కుర్రాడిగా ఉన్నప్పటినుంచే సమాజం గురించి ఆలోచించేవారు. అందుకే ప్రతి విషయం పైనా స్పందిస్తారు. రాజకీయాల్లోకి వచ్చారు కాబట్టి జాతీయ సమైక్యత, సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని అందరూ అనుకుంటారు. కానీ, ఆయన ఖుషిలో 'యే మేరా జహాన్..' బద్రిలో 'ఐయామ్ యాన్ ఇండియన్' బాలులో 'ఇంతే ఇంతింతే సాంగ్' ఆ తర్వాత 'గుడుంబా శంకర్'లో 'లేలే లేలే ఇవ్వాళే లేలే..' ఇలా ప్రతి సినిమాలోని పాటల్లో ఆయన ఏదోఒక సందేశం ఇస్తూనే ఉన్నారు. పవన్ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే.. శ్రీశ్రీ పద్యానికి ప్యాంట్ షర్ట్ వేసి స్వాగ్ అనే ఒక ఆయువు పోస్తే అదే పవన్‌కల్యాణ్. అవతల వ్యక్తిని గౌరవించే పద్ధతి, ఒక మాట ఇస్తే దానిపై నిలబడేతత్వం. సినిమాలో సహజంగా కనిపించడం కోసం ఆయన పడే కష్టం అన్ని ఆయన గొప్పతనానికి నిదర్శనం. చిన్న డైలాగ్ కోసం కూడా రిహార్సల్స్ చేస్తారు. టైం తీసుకొని బాగా వచ్చేవరకూ ప్రాక్టీస్ చేస్తూనే ఉంటారు అని ప్రశంసించారు.

## ప్రభాస్.. ఫౌజీ దసరాకు పక్కా

**శరవేగంగా సాగుతున్న షూటింగ్**




ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రెబల్ స్టార్ ప్రభాస్ .. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. అందులో హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిస్టారికల్ వార్ డ్రామా 'ఫౌజీ' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను ఈ ఏడాది దసరాకు రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. అయితే, అనుకున్న సమయానికి షూటింగ్ ఫినిష్ అవడం కష్టమని, ఫలితంగా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఏది ఏమైనా సరే ఈ చిత్రాన్నివిజయదశమి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ గట్టిగా ఫిక్స్ అయ్యారట. దసరా సీజన్ టాలీవుడ్‌లో అతిపెద్ద సినిమాలకు కలిసొచ్చే సమయం కావడంతో, ఆ లోపే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు హను రాఘవపూడి విజన్‌పై పూర్తి నమ్మకంతో ఉన్న మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ, ఆయనకు పూర్తిగా 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చినట్లు తెలుస్తోంది. టెక్నికల్ వాల్యూస్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అనుకున్న సమయానికి అవుట్‌పుట్ తీసుకురావడమే లక్ష్యంగా టీమ్ పనిచేస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ ఏడాది జూలై లేదా ఆగస్టు లోపు షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంతో ఇమాన్వీ హీరోయిన్‌గా టాలీవుడ్‌కి పరిచయం అవుతోంది. మొత్తంగా.. ఈ సినిమాతో ప్రభాస్ మరోసారి పాన్ ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

# విడుదలకు ముందే దురంధర్ కలెక్షన్లు

**ప్రీరిలీజ్ కోసం 130 కోట్లు రాబట్టినట్లు ప్రచారం**




బాక్సాఫీస్ వద్ద మరోసారి కలెక్షన్ల వర్షం సృష్టించేందుకు 'ధురంధర్ 2' సిద్ధమవుతోంది. రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, దర్శకుడు ఆదిత్యధర్ తెరకె క్కించిన మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డులు కొల్లగొడుతోంది. 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రం, కేవలం అడ్వాన్స్ సేల్స్ ద్వారానే వంద కోట్ల క్లబ్‌లో చేరి అందరినీ ఆశ్చర్యపరిచింది. పెయిడ్ ప్రివ్యూల్లోనే కోట్లు వసూలుచేస్తోంది. ఈ కలెక్షన్లు చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' ప్రభంజనం ఏ స్థాయిలో ఉండనుందో తెలుస్తోంది. భారీ అంచనాల మధ్య ఉగాదికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఒకరోజు ముందుగానే పెయిడ్ ప్రివ్యూలు ఉండనున్నాయి. దీంతో దీని టికెట్స్ హాట్‌కేకుల్లా అమ్ముడైనట్లు తెలుస్తోంది. ప్రివ్యూల ద్వారా రూ.40.54 కోట్లు, మొదటిరోజు అడ్వాన్స్ బుకింగ్స్‌లో రూ.29 కోట్లు వచ్చాయని సినీ వర్గాలు వెల్లడించాయి. వీటితో పాటు ఓవర్సీస్‌లో సుమారు రూ.60 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయని సమాచారం. దీంతో మొత్తంగా ఈ సినిమా విడుదలకు రెండు రోజుల ముందే రూ.130 కోట్లు తన ఖాతాలో వేసుకున్నట్లు తెలుస్తోంది. దేశ వ్యాప్తంగా 15,000 థియేటర్లలో ఈ సినిమాను ప్రదర్శించనున్నారు. ఇప్పటివరకూ 4.7లక్షల టికెట్లు అమ్ముడైనట్లు తెలుస్తోంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఇది విడుదలవుతోంది. దాదాపు 3 గంటల 55 నిమిషాల నిడివి ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. నిడివి, సెన్సార్‌పై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## వ్యక్తిగత జీవితాలపై..

# కెమెరాల కన్ను

**ముంబై నుంచి చెన్నైకి పాకిన జాఢ్యం**

**విజయ్, త్రిషల వ్యవహారంపై ఖుష్బూ**



విజయ్, త్రిషల గురించి కొన్ని రోజులుగా వస్తోన్న వార్తలపై నటి ఖుష్బూ మరోమారు స్పందించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో త్రిష గురించి మాట్లాడుతూ.. ఆమె చాలా హుందాగా ఉంటుందన్నారు. తెలియని వారు చేసే కామెంట్స్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. 'ప్రస్తుతం మనం ఎలాంటి రోజుల్లో ఉన్నామంటే.. ఎవరైనా తుమ్మినా వాళ్లను నిందించేస్తున్నాం. ఇది చాలా దురదృష్టకరం. నాకు విజయ్, త్రిష ఇద్దరూ బాగా తెలుసు. ముఖ్యంగా త్రిష నాకు చాలా సన్నిహితురాలు. నాకు తెలిసిన గొప్ప మహిళల్లో తను ఒకరు. ఎంతో మృదుస్వభావి అని చెప్పారు. ఇక రూమర్స్ సృష్టించేవారు, ఫొటో గ్రాఫర్లను ఉద్దేశించి ఖుష్బూ మాట్లాడుతూ.. ఈ ఫొటోగ్రాఫర్లు ప్రతిచోటా సెలబ్రిటీల వెనకపడటం అనేది ముంబయిలో చూస్తుంటాం. ఇప్పుడు ఆ సంస్కృతి చెన్నైలో కూడా మొదలవడం బాధాకరం. ఎదుటివారి వ్యక్తిగత జీవితాల గురించి కామెంట్స్ చేసేవారు.. తమ సమస్యల కంటే ఇతరుల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికే ఇష్టపడతారు. ఒకరి గురించి తప్పుగా మాట్లాడుతూ వారు ఒక రకమైన పైశాచిక ఆనందాన్ని పొందుతుంటారు. ఇలాంటి కామెంట్స్ చేసేవారిలో 99.9 శాతం మంది ఎవరో కూడా మనకు తెలియదు. అలాంటివారు చేసే వ్యాఖ్యలకు స్పందిస్తూ మన విలువైన సమయాన్ని వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నాను అని ఖుష్బూ అన్నారు. ఇటీవల కూడా ఖుష్బూ వీరిద్దరి గురించి మాట్లాడారు. 'ఈ వ్యవహారంతో ప్రజలకు ఏం సంబంధం ఉందో నాకు అర్థంకావట్లేదు. అది వారి వ్యక్తిగతం. దీనిని ఎందుకు పెద్ద విషయంలా చూస్తున్నారు?' అని పేర్కొన్నారు.

## గాడ్ ఫాదర్ దర్శకుడితో పవన్ మూవీ అంటూ ప్రచారం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా తన రాజకీయ బాధ్యతలను నిర్వర్తిస్తూనే, మరోవైపు సినిమాలను కూడా పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ఆయన కొత్త ప్రాజెక్టుల గురించి ఏదో ఒక వార్త హల్చల్ చేస్తూనే ఉంది. తాజాగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో దర్శకుడు మోహన్ రాజా, పవన్ కళ్యాణ్ కాంబినేషన్‌లో ఒక భారీ సినిమా రాబోతుందంటూ వినిపించిన వార్తలు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. పవర్ స్టార్‌తో సినిమా గురించి ఎలాంటి ప్రతిపాదనలు లేవని స్పష్టమైంది. పవన్ నెక్స్ట్ లైనప్‌లో ఉన్న సినిమాల్లో ఓజీ సీక్వెల్ లేదా ప్రీక్వెల్‌తో పాటు హరిహర వీరమల్లు పార్ట్ 2 కూడా ఉంది. అలాగే.. సురేందర్ రెడ్డితో ఓ సినిమా చేయబోతున్నారు. నెక్స్ట్ పవన్ నుంచి ఇమ్మీడియేట్‌గా సెట్స్ పైకి వెళ్లనున్న సినిమా సురేందర్ రెడ్డిదే. ఓజీ, వీరమల్లు సీక్వెల్స్ ఎప్పుడు ఉంటాయనే విషయంలో మాత్రం క్లారిటీ లేదు. ప్రస్తుతానికైతే.. పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787